


# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 196 వెల : 4 గురువారం 03 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12





## హెల్త్ టూరిజం హబ్‌గా

# హైదరాబాద్ అభివృద్ధి

☛కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు ☛బంజరాహిల్స్‌లో ఏఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం ☛నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

**హైదరాబాద్,జులై 2:** వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

☛అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం ☛క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే ☛ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు ☛ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం ☛కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**సంగారెడ్డి, జూలై 02:** పాశమై లారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్

మిగతావి 2లో

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

- జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



**ములుగు,జులై2:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026

మిగతావి 2లో

## దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

☛తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
☛దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
☛రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై 2:** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ

మిగతావి 2లో



## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**హైదరాబాద్,జులై 2:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్,

మిగతావి 2లో

## బనకచర్లపై దుష్ప్రచారాలు

# ఆపండి

☛అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా..?
☛సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్




**హైదరాబాద్,జులై 2:** బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ లు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు

మిగతావి 2లో

# నాకు వేరే ఆప్షన్ లేదు..

- సీఎం పదవిపై డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు..!



**కర్నాటక,జూలై 02:**కర్నాటక ముఖ్యమంత్రి మార్పుపై ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, వార్తలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెక్ పెట్టారు. డీకే శివకుమార్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్లు తానే కర్నాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి సందేహాలున్నాయని ప్రశ్నించారు. సీఎం మార్పుపై ప్రతిపక్ష పార్టీ బీజేపీ, జేడీఎస్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

మిగతావి 2లో

# బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

- పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక



**న్యూఢిల్లీ, జూలై 02:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షు లను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నా రు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివే స్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపా రు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా,28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కు లు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజా తరను నిర్వహిస్తుం టారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగా ంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడను న్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంప హాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి.

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుల ఎన్నికైన సంగతి తెలిసిందే.

## నాకు వేరే ఆప్షన్ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపడేశారు. వారంతా పార్టీ అధిష్టానమా? ప్రశ్నించారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ తనకు మరో ఆప్షన్ లేదని వ్యాఖ్యా నించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎవరికీ అడగలే దని.. నాయకత్వ మార్పు అంశంపై బహిరంగ ప్రకటనలు చేసే నాయకులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అందరూ కష్టపడి పని చేశారని, తనలాంటి లక్షలాది మంది కార్యకర్తలు పని చేశారని.. మనం మొదట వారి గురించి ఆలోచి ంచాలన్నారు. సిద్ధ రామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు 'వేరే మార్గం' లేదని తెలిపారు.

## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహ ణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమా ర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వాతా వరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపో యానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు



సంగారెడ్డి,జులై2: సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జులై 2: పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం పక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ పక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

# అనుమానస్పదంగా ఓ యువకుడు ఆత్మహత్య



**వికారాబాద్ :** అనుమానాస్పదంగా ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుడు కుటుంబ సభ్యులు, పోలీసులు,తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా గోపాల్ పూర్ మండలం ఏరుట్ల గ్రామానికి చెందిన రమేష్ (32) హైదరాబాద్ నగరం మెహిదీపట్నంలో ఓ ప్రైవేట్ కంపెనీలో సర్వేర్ గా పని చేస్తున్నా రమేష్,సోమవారం స్నేహితులతో కలిసి అనంతగిరి వెళ్తున్నానని చెప్పి అనంతగిరి గుట్టకు వచ్చి ఒక్కసారిగా స్నేహితులకు కనిపించకుండా పోవడంతో స్నేహితులు ,రమేష్,కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయకపో వడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులు అనంతగిరికి వెళ్ళి పార్కింగ్ లో ఉన్న వాహనన్ని గుర్తించి వికారాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు రమేష్,ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసు వారితో వెతికినా వాతావరణం అనుకూలించకపోవడంతో ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో తిరిగి బుధవారం ఉదయం పోలీసులు, కుటుంబ సభ్యులతో కలిసి వెతుకగా అనుమానస్పదంగా ఓ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది ఉండడాన్ని చూసిన పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని పూర్తి వివరాలు వెల్లడిస్తామని వికారాబాద్ పోలీసులు తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలో విషాదం

## - విద్యుత్ షాక్ తో ఓ రైతు మృతి

**వికారాబాద్ :** పొలానికి నీరు పారించేందుకు బావి మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్,కు గురై ఓ రైతు మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఎర్రగడ్డ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు ఎర్రగడ్డ పల్లి కాలనీకి చెందిన మహమ్మద్ తాజాదిన్,(63) అనే రైతు జూన్ 29 నాడు సాయంత్రం తన పొలానికి వెళ్లి బావి మోటారు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్,కు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పొలం దగ్గరికి వెళ్లి మహమ్మద్ తాజాదిన్,పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# బైకు అదుపుతప్పి డివైడర్ కు ఢీ

**కొండమల్లేపల్లి :** రోజున చింతకుంట్ల గ్రామానికి చెందిన ఐతరాజు అజయ్, తండ్రి కాశయ్య , వయస్సు 22 సంవత్సరములు ,కులం రజక ,వృత్తి ఆటో డ్రైవర్ మరియు అదే గ్రామానికి చెందిన ఐతరాజు అంజి ,తండ్రి సత్తయ్య వయసు 25 సంవత్సరాలు, కులం రజక, కొండమల్లేపల్లి కి పని ఉందందున బైకు 0878 నెంబర్ గల బైకుపై కొండమల్లేపల్లి వచ్చి పనిముగిన అనంతరం తిరిగి తమ గ్రామానికి వర్షంలో వెళుతుండగా మార్గ మధ్యలో జనప్రియ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్న సమయంలో బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న ఇనుప గ్రిల్స్ ఢీకొట్టగా వెనకాల కూర్చొని ఉన్న ఐతరాజు అజయ్ కి తలకి తీవ్రమైన గాయం అయ్యి అక్కడికక్కడే చనిపోయినాడు బైకు నడుపుతున్న అంజికి కాళ్లకు చేతులకు రక్త గాయాలు అయినాయి . ఇట్టి సంఘటనపై మృతుని తల్లి ఐతరాజు అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది కొండమల్లేపల్లి ఎస్ ఐ రమేష్ తెలియజేశారు.




# గ్రామాల అభివృద్ధే భారతీయ జనతా పార్టీ ప్రధాన లక్ష్యం - గుడాల వెంకటేష్

**వికారాబాద్ :** గ్రామంలో నీటి సమస్యతో ప్రజల ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని బిజెపి సీనియర్ నాయకుల ఆదేశాల మేరకు నూతనం గా బోరు వేయించిన కుల్కచర్ల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుడాల వెం కటేష్,ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్న ఏం తెలుసు కున్న భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తో నీటి సమస్యపై చర్చించి బోరు కు సరిపడా నిధులు మంజూరు చేయించడం జరిగింది. దింతో బుధ వారం కరణం ప్రహ్లాద్ రావు,ఆదేశాల మేరకు అల్లాపూర్ గ్రామంలో నూతనంగా బోరు వేయి ంచడం జరిగిందన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి దేహంగా ప్రజా సంక్షే మం వైపు నిరంతరం పనిచేస్తూ ప్రజా అవస రాలు తీరుస్తుందని రాబోవు కాలంలో ఏ స్థానిక ఎన్నికలు వచ్చినాప్పటికీ ప్రజలందరూ భారతీ య జనతా పార్టీని ఆశీర్వదిస్తే గ్రామాల అభివృ ద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన అన్నా రు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ..మా గ్రామంలో నీటి సమస్యను తెలుసుకొని నూతన బోర్ వేయించి నీటి సమస్య పరిష్కరి ంచినందుకు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,సందని బిచ్చయ్య,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష ్,గాదె మల్లేష్,బీజేపీ నాయకులు వెంకట య్య,వడ్డే మల్లేష్,ప్రశాంత్,శివ,బూత్ అధ్యక్షులు సంతోష్,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట మున్సిపాలిటీలో దొంగలు పడ్డారు

**సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపాలిటీలో దొంగలు పడి నీటి బిల్లు పుస్తకము నెంబర్ 267 దొంగతనం జరిగినట్లు గత మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అసలు ఏం జరిగింది వివరాల్లోకి వెళితే, 2024 -25 నల్ల బిల్లు ఇలా వసూళ్ల కోసం బిల్ కలెక్టర్ కి ఇచ్చిన రశీదు పుస్తకం నెంబర్ 267 సీరియల్ నెంబర్ ఉన్నదాన్ని చౌడం సురేష్ కు అధికారులు ఇవ్వడం జరిగింది, సదరు రషీద్ పుస్తకానికి సంబంధించి సుమారు 33 రసీదుల ద్వారా బిల్లులు వసూలు చేసి ఆ డబ్బులను మున్సిపల్ రెవిన్యూ కార్యాలయంలో జమ చేసినట్లు తెలిపారు తరువాత బిల్ కలెక్టర్ సొంత పనిమీద సెలవు పెట్టినట్టు సమాచారం, సంబంధిత అధికారులు కార్యాలయంలో పనిచేస్తున్న తోటి సిబ్బంది బిల్ కలెక్టర్ సైదులు ద్వారా చౌడం సురేష్ వద్ద నుండి రషీద్ బుక్కును హ్యాండ్ హెల్డర్ మిషన్ తీసుకురావాలని పై అధికారులు ఆదేశించడం తో వాటిని తిరిగి తీసుకువచ్చి కార్యాలయంలో అప్ప చెప్పినట్లు ప్రత్యక్ష సాక్షిగా సమాచారం, ఆ తరువాత రశీ దు పుస్తకం కనిపించకుండా పోయిందని గుసగుసలు గుప్పుమన్నాయి, ఈ లోపే 267 పుస్తకం మాయమైనట్లు ఆడిట్ అధికారుల కంట పడింది, గత మున్సిపల్ కమిషనర్ చౌడం సురేష్ కు, మున్సిపల్ రెవెన్యూ అధికారి కళ్యాణి కి మరో సీనియర్ అధికారికి మెమోలు జారీ చేసినట్లు తెలిసింది, మేమోలను ఆధారంగా చేసుకొని, సూర్యపేట పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై విచారించినట్లు తెలిపారు. ఏదేమైనాప్పటికీ అంత పెద్ద మున్సిపాలిటీలో అంత విలువైన నీటి బిల్లు పుస్తకము దొంగత నానికి గురి కావడం పలు అనుమానాలకు తావిస్తుంది తోటి సిబ్బంది ఈ పని చేసి ఉంటారా అని అనుమానాలు వ్యక్తమవుత ున్నాయి ఆ బిల్లు పుస్తకంలో లక్షల రూపాయలు విలువచేసే బిల్లులు ఉన్నట్లు సమాచారం.




# పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు పెన్నుల పంపిణీ

## - శ్రీనిజకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు విద్యార్థులు

**వికారాబాద్ :** పుట్టినరోజు సందర్భంగా తోటి విద్యార్థులకు పెన్నులు, పంపిణీ చేసి విద్యార్థు లకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థిని శ్రీనిజ,వి కారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహి ద్ పూర్, గ్రామంలోని సందడి గడ్డ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న చిట్టెల శ్రీజ,బు ధవారం తన పుట్టినరోజు సందర్భంగా ఒకటో తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యా ర్థిని విద్యార్థులందరికీ పెన్నులు పంపిణీ చేసి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. .పాఠశాలలో చదువుతున్న.. విద్యార్థిని విద్యార్థులందరూ సేవాభావం అలవర్చుకో వాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు,శ్రీనిజకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకముగా వ్యవహారించాలి



## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,





**వరంగల్ :** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే%ొ% ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ వున్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం






## - ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,

**వరంగల్ :** పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని ఈస్ట్ జోన్ డీసీపీ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను బుధవారం ఈస్ట్ జోన్ డీసీపీ ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ %డ% వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్నడూ లేనంతగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



**భూత్పూర్, జులై 02 :** రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ప్రజా అవసరాలను తీరుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిందని ఆయన అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో కొన్ని లోపాలు ఉన్నందువల్ల సబ్సిడీ డబ్బులు లబ్ధిదారులకు రావడంలేదని ఆయన తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో అన్ని పథకాలను మహిళా సంఘాల ద్వారానే అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఏడాదికి 5500 కోట్ల రూపాయలను ఆర్టీసీ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని.. దీంతో రాష్ట్రంలో ఆర్టీసీ లాభాల బాట పట్టిందని తెలిపారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు సన్నబియ్యం తినాలని ఆలోచనతో రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేనంతగా మన రాష్ట్రంలో సన్నబియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామంలో మహిళా సంఘం సభ్యురాలు అయిన చెన్నమ్మ విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కుటుంబానికి 10 లక్షల రూపాయలను అందజేశారు.మృతురాలు సంఘంలో 84 వేల రూపాయలు అప్పు ఉండగా ఆ అప్పును ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. అనంతరం మండలంలోని మద్దిగట్ల గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో తయారుచేసిన వంటకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నూరు నజీబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే సతీమణి కవిత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, నాయకులు నరసింహారెడ్డి, బోరింగ్ నర్సింలు, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదరతో బాధితుల వాగ్వాదం సర్దిచెప్పిన మినిస్టర్





**హైదరాబాద్, జులై 2:** సిగాచి పరిశ్రమ వద్దకు మంత్రి దామోదర రాజనర్సింహా ఈరోజు (బుధవారం) ఉదయం చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహా సముదాయించారు.ఆ రిపోర్ట్ వచ్చాకే: మంత్రి దామోదర అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు.ఘటనపై రాహుల్ సీరియస్: మీనాక్షిఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు.ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా: మహేష్ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు మరణ శాసనం కాబోతున్నది



**హైదరాబాద్ :** గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు మరణ శాసనం కాబోతుంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదావరి పేరుతో నాగార్జున సాగర్ కుడి కాలువను డబుల్ చేసి రోజుకి రెండు టీఎంసీల కృష్ణా జలాలను తరలించే కుట్ర జరుగుతుంది. మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా నిజాయితీగా పోరాడు.. తెలంగాణకు అన్యాయం చేయకు అని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ మొత్తం నీళ్ళు వదిలేసిండు అంటడు రేవంత్ రెడ్డి.. 2.10.2020 నాడు కేసీఆర్.. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారు. అందులో ఏముంది 3000 టీఎంసీల మిగులు జలాలు సగటున ఉంటున్నాయి. ప్రస్తుతం ఉన్న 968 కాక, ఈ మూడు వేలలో వాటా కావాలని, మొత్తం 2918 టిఎంసీలు తెలంగాణ హక్కు అని స్పష్టంగా కేసీఆర్ రాశారు. గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి ఏమైనా చేసుకో అన్నడు మొన్న. నువ్వెవడివి తెలంగాణ హక్కులు వదిలి పెట్టడానికి అంటే నిన్న రేవంత్ రెడ్డి మాట మార్చిండు. వరద జలాల్లోనూ వాటా కావాలని నిన్న అంటున్నడు. 3000 టీఎంసీలు అనేది ఓసారి బ్రహ్మ పదార్థం అంటడు, రాచపుండు అంటడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు. సముద్రంలో కలిసే జలాలు 58 ఏండ్ల సగటు 3వేల టీఎంసీల దాకా ఉంది. ఇది తెల్వక రేవంత్ రెడ్డి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నడు. నదీ మార్గంలో నీళ్ల తేవాలని ఆనాడు కేసీఆర్, జగన్‌తో అన్నారు. అది కాదని భూభాగంలో నీళ్లు తరలించే ప్రయత్నం మొదలు పెట్టారు. కేసీఆర్ ఆదేశాల మేరకు 2022లో నేను ఢిల్లీ వెళ్లి షెకావత్‌కి లేఖ అందించాను. గోదావరి పెన్నా లింక్ అడ్డుకోవాలని కోరాను. గోదావరి బనకచర్ల ప్రాజెక్టులో కృష్ణా నీళ్ల మళ్లింపు కూడా ఉంది. డీపీఆర్‌లో క్లియర్‌గా పేర్కొన్నారు. రెండు నదుల నీళ్లు కొల్లగొడుతామని చెప్పారు. నాగార్జునసాగర్ కుడి కాల్వను డబుల్ చేసి, రోజుకు 2 టిఎంసీల చొప్పున వరద జలాల పేరిట బొల్లపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తామంటున్నరు. ఒకవైపు గోదావరి, మరోవైపు కృష్ణా నీళ్ల తరలింపు కోసమే గోదావరి బనకచర్ల ప్రాజెక్టు. ఏ విధంగా చూసినా గోదావరి బనకచర్ల తెలంగాణకు మరణ శాసనం కాబోతున్నది. నువ్వు అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ తెలంగాణ ద్రోహివే. నీళ్లు ఏపీకి దారాదత్తం చేసి తెలంగాణ ద్రోహిగా మిగిలిపోకు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలకు సిద్ధం కావాలి



**వెల్దండ, జులై 2 :** 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీ విరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు, వెల్దండ హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు మసనం యాదగిరి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం వెల్దండలో ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతీ నెలా రూ. 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు. కానీ గత నెల రూ .180 కోట్లు మాత్రమే విడుదల చేశారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని, పీఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని , ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. యాదగిరి లాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని నూతన ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ చిన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎపి మల్లయ్య,జిల్లా కోశాధికారి బాల్ రాజ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నెహ్రూ ప్రసాద్,మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు గారు, మండల అధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ బాధ్యులు ఆర్. లక్ష్మణ్, చంద్రశేఖర్, నీరటి జైపాల్, మండల కోశాధికారి కె. వెంకటయ్య పాల్గొన్నారు. రాజస్వ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసులు, వి. అంజయ్య, కె. శ్రీనివాసులు, మండల పూర్వ అధ్యక్షుడు నాగభూషణం, మండల పూర్వ ప్రధాన కార్యదర్శి బి. రవి, పుష్పలత, గంగా భవాని, సాజిదా తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



**ఖమ్మం, జులై 02:** 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం -బనకచర్ల నీటి విషయంలో ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈ సందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి శాఖల మధ్య సమన్వయ లోపం.. ప్రజలకు శాపం

ప్రభు త్వం బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారికి మెరుగైన వైద్యం అందించి, కోలుకునేవరకు వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ తరహా ప్రమాదాలు జరగకుండా అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన వారికి కవిత ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది. అందులోభాగంగా ఇటీవల అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు.

# యాజమాన్యం తప్పుంటే కఠిన చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి** జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొ౦క దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు.ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార?ండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్‌ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.

# బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ ఒక పార్టీకి ఫ్యాషన్ అయిందని విమర్శించారు. అవసరాలకోసం సెంటిమెంట్ పేరుతో ప్రజలను చంపుతున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్, వరంగల్ తండాల్లో ప్రజలకు అన్యాయం జరిగితేనే తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడాలని రాకేష్‌రెడ్డి హితవు పలికారు. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో రాకేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు అయిందని.. ఆత్మగౌరవం బ్రహ్మాండంగా ఉందని చెప్పుకొచ్చారు. ఇక మీదట తెలంగాణ పదం తక్కువగా వాడాలని సూచించారు. కొందరు ఆడితేనే బతుకమ్మ కాదని.. బతుకమ్మ అందరిదని స్పష్టం చేశారు. కొందరికీ ఇబ్బందులు వస్తే తెలంగాణ ఆత్మగౌరవానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లీడర్ల వ్యాపార భాగస్వాములంతా ఆంధ్రావాళ్లేనని ఆరోపణలు చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో కాంట్రాక్టులన్నీ ఏపీ వాళ్లకే ఇచ్చారని విమర్శించారు. నా భార్యది నెల్లూరు, సీఎం రేవంత్‌రెడ్డి అల్లుడిది ఆంధ్రా అని రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు.

# మేడారం మహాజాతర తేదీలు ఖరారు



**ములుగు, జులై 2:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. తొలిరోజు జనవరి 28న సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి సారలమ్మను, గోవింద రాజు, పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర మొదలవుతుంది. రెండో రోజు 29న సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు.ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగ.

# సంక్షిప్తీకరణ భారత రాజ్యాంగం పుస్తకావిష్కరణ




**భూదాన్ పోచంపల్లి, జులై 02 :** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ( కొంగరి భాస్కర్ ఆడిటోరియం) లో నిజాం కళాశాల ప్రొఫెసర్ తడక యాదగిరి సంక్షిప్తంగా రూపొందించిన భారత రాజ్యాంగం పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండీ రియాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వం చేకూరాలన్నారు. జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని, ప్రతి ఒక్కరి సమానత్వం కోసం రాజ్యాంగం రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలు మాత్రమే సర్వాధికారులని, ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలను చైతన్యవంతులు చేయడానికి భారత రాజ్యాంగాన్ని సంక్షిప్తంగా అనువాదం చేశారని, మన రాజ్యాంగ స్ఫూర్తిని దశ దిశల వ్యాప్తం చేసేందుకు ఇంటింటా రాజ్యాంగ కార్యక్రమాన్ని ఈ సంవత్సరమంతా నిర్వహించాలన్నారు.600 పుస్తకాలను అందిస్తే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో ఏర్పాటు చేస్తానని తెలిపారు. భారత రాజ్యాంగం పుస్తకాన్ని సంక్షిప్తంగా రూపొందించడం పట్ల తడక యాదగిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేశ్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్, బ్యాంక్ డైరెక్టర్లు ఏలే హరిశంకర్, రాపోలు వేణు, మక్తల నరసింహ, కొండమడుగు ఎల్ల స్వామి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు చి%శీ%తకింది రమేశ్, గునిగంటి రమేశ్ గౌడ్, భోగ విష్ణు, అంకం మురళి, ఏలే భిక్షపతి, రాపోలు శ్రీను, పాలాది యాదగిరి, భారత భూషణ్, బొమ్మ హరిశంకర్, వలందాస్ ప్రవీణ్, భోగ నరసింహ పాల్గొన్నారు.

# వర్గల్ కమాన్ వద్ద అనుమానాస్పద వ్యక్తుల అరెస్ట్



**వర్గల్** రాత్రిపూట మేకల దొడ్ల నుండి దొంగతనంగా మేకలను ఎత్తుకెళ్లిన దొంగలను బుధవారం గౌరారం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వర్గల్ కమాన్‌వద్ద బుధవారం ఉదయం గౌరారం స్టేషన్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిం చారు. వారిని స్టేషన్‌కు తరలించి విచారించగా.. హైదరాబాద్ కాచిగూడ ప్రాంతానికి చెందిన సుర్యవం రాహుల్ (22) మరొకతను ధరంకార్ గోపాల్‌కృష్ణ (23) హైదరాబాద్ (కుషాయిగూడ)కు చెందినవారుగా చెప్పారు.ఈ ఇద్దరు వ్యక్తులు గత ఏప్రిల్ నెల 17వ తేదీన మరో ఇద్దరు వ్యక్తులైన నీరజ్‌కుమార్, మాఖన్‌వాశాల్‌సింగ్‌లతో కలిసి గౌరారం, తొగుట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో రాత్రిపూట మేకల దొడ్లల్ల నుండి మేకలను ఎత్తుకెళ్లారని.. తిరిగి ఈ రోజు కూడా ఎక్కడెక్కడా దొంగతనాలకు మేకల షెడ్డులు అనువుగా ఉన్నాయో వెతకడానికి వచ్చినట్టు విచారణలో తెలిపారని ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.మొత్తం నలుగురిలో ఇద్దరు పరారీలో ఉండగా.. బుధవారం దొరికిన ఇద్దరిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి పథంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం



**సికింద్రాబాద్, జులై 2 :** సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్ర స్థానంలో నిలుపుతామని, నిధుల కొరతకు వెనుకాడకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో బుధవారం సుమారు రూ.75 లక్షల విలువజేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. చిలకలగూడలోని వెంకటేశ్వర నగర్‌లో రూ.25 లక్షలు, మార్కండేయ నగర్‌లో రూ.28 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు, సీతాఫల్ మండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో రూ.14 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అధికార యంత్రాంగం వర్షా కాలంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక కార్పొరేటర్‌లతో సమన్వయం చేసుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను చురుకుగా చేపడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు స్వర్ణలత, కౌశిక్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు



**మహబూబ్‌నగర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుపై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని పేర్కొన్నారు. ఇవాళ బాలానగర్ మండలం మోతి ఘనపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. బనకచర్ల ఆపడానికి లేఖలు రాస్తే సరిపోదు ఉత్తమ్ అన్న.. చంద్రబాబు కోవర్టులకు కాంట్రాక్టులు, కరెంటు కట్ చేయండని అప్పుడే ఆంధ్ర పాలకులు మన వద్దకు వస్తారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. తెలంగాణకు నీళ్లు, విద్యుత్ అవసరం ఉన్న సమయంలో బనకచర్ల లాంటి విభజనోత్తర ప్రాజెక్టులను కట్టడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే. ఇది తెలంగాణ ప్రజల హక్కులను కాలరాయడమే అని అనిరుధ్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చంద్రబాబుకు కోవర్ధులు ఉన్నారని.. చంద్రబాబు నాయుడు కట్టే బనకచర్ల ప్రాజెక్టును ఆపాలంటే, కోవర్టులకు నీటి కనెక్షన్లు, కరెంట్ కనెక్షన్లు కట్ చేయాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకుండా ఆపాలని, అప్పుడు ప్రాజెక్టు ఆటోమేటిక్‌గా బంద్ అవుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఎంజీయూ డిగ్రీ ఫలితాలు విడుదల



**రామగిరి, జూలై 02 :** మహాత్మాగాంధీ యూనివవర్సిటీ ఆధ్వర్యంలో నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన పలు సెమిస్టర్ ఫలితాలను బుధవారం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి విడుదల చేశారు. ఫలితాలను లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ అవకాశం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్స్ డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ ప్రవళిక, పరీక్షల విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ భిక్షమయ్య పాల్గొన్నారు. ఫలితాలు ఇలా..ప్రథమ సెమిస్టర్‌కు 6,071మంది హాజరుకాగా 1,321మంది ఉత్తీర్ణత సాధించారు. 4,722 మంది ప్రమోట్ కాగా 28 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 21.76 శాతం ఫలితాలు వచ్చాయి. ద్వితీయ సెమిస్టర్‌కు 10,413 మంది హాజరు కాగా 2,453 మంది ఉత్తీర్ణత సాధించారు. 6,636 మంది ప్రమోట్ కాగా 36 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 23.56 శాతం ఫలితాలు వచ్చాయి. మూడో సెమిస్టర్‌కు 5,112 మంది హాజరు కాగా 1,589 మంది ఉత్తీర్ణత సాధించారు. 3,499 మంది ప్రమోట్ కాగా 24 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 31.08 శాతం ఫలితాలు వచ్చాయి. నాల్గొవ సెమిస్టర్‌కు 8,664 మంది హాజరు కాగా 3,123 మంది ఉత్తీర్ణత సాధించారు. 5,270 మంది ప్రమోట్ కాగా 34 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 36.05 శాతం ఫలితాలు వచ్చాయి. ఐదో సెమిస్టర్‌కు 4,172 మంది హాజరు కాగా 1,545 మంది ఉత్తీర్ణత సాధించారు. 2,613 మంది ప్రమోట్ కాగా 14 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 37.03శాతం ఫలితాలు వచ్చాయి. ఆరో సెమిస్టర్‌కు 8,488 మంది హాజరు కాగా 3,910 మంది ఉత్తీర్ణత సాధించారు. 4,557 మంది ప్రమోట్ కాగా 21 మందిని మాల్ ప్రాక్టిస్‌లో ఉంచగా 46.07 శాతం ఫలితాలు వచ్చాయి.

# ప్రతీ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



**రామంతాపూర్, జూలై 2 :** రామంతాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం ఏడీఆర్ఎం హాస్పిటల్ నుండి కార్డినల్ గ్రేసెస్ స్కూల్ వరకు 1 కోటి 30 లక్షలతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికీ అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ.. రామంతాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు బాలరాజు , కాపర్తి మోహన్, రమేష్, బిజెపి నాయకులు కుమార్ స్వామి, నిరంజన్ గౌడ్, దయాకర్ రెడ్డి కృష్ణమూర్తి,టిఆర్ఎస్ నాయకులు పోసాని పవన్, మహమ్మద్ జాంగిర్, మంజుల, ఇందిరా, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోముల సోదరుల విరాళం

**నకిరేకల్** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ విద్యార్థుల్లో ప్రతిభను, పోటీతత్వాన్ని, ప్రమాణాలను పెంచేందుకై ఏర్పాటు చేసిన స్వర్ణ పతకం కోసం పాలెం గ్రామ వాస్తవ్యులు నోముల మురళి రిటైర్డ్ ఎస్పీ, ఆయన సోదరులు తమ తల్లిదండ్రులు దివంగత మంగమ్మ, రాములు జ్ఞాపకార్థం రూ.1,25,000 నగదును విరాళంగా ఇచ్చారు. ఈ విషయాన్ని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య బుధవారం తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రవచించిన "పే బ్యాక్ టు సొసైటీ" నినాదాన్ని అనుసరిస్తూ ప్రతి ఏటా కళాశాల టాపర్ కు ప్రదానం చేయనున్న స్వర్ణ పతకం కోసం శాశ్వత నిధికి విరాళం అందించిన నోముల మురళి సోదరులకు ఎమ్మెల్యే వేముల వీరేశం, పట్టణ ప్రముఖులు, దివంగత మంగమ్మ, రాములు జ్ఞాపకార్థంవిద్యార్థి సంఘాలు, కళాశాల డోనర్స్ కమిటీ, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. నకిరేకల్ ప్రాంతం ప్రతిభావంతుల నెలవు కావాలన్న నోముల సోదరుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నిరంతరం ప్రేరణ కల్పిస్తూ, ప్రతిభను పెంచేందుకు తమవంతుగా ప్రయత్నిస్తామని బెల్లి యాదయ్య తెలిపారు. అడ్వకేట్ నోముల గోవిందరాజులు తమ సోదరుల తరఫున విరాళం చెక్కును అందించారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పతనానికి ఇదే నాంది



**చండూరు, జూలై 02 :** బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. చండూరు పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. తమ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ తోకల వెంకన్నకు చెందిన భవనాన్ని సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పతనానికి నాంది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి సహకారంతో చండూరు మున్సిపాలిటీకి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కానీ ఇప్పటి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఉన్న నిధులను సద్వినియోగం చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పరిపాలనను పక్కకు పెట్టి తుగ్లక్ అరాచకాలకు తెరలేపుతున్నాడని, ఇకనుంచి ఆయనను తుగ్లక్ రాజగోపాల్ రెడ్డిగా పిలవాలన్నారు. డీపీఆర్ లేకుండా రోడ్డు వెడల్పు పనులు రాజగోపాల్ రెడ్డి మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు పనులకు డీపీఆర్ లేకుండా ఒక దగ్గర 95 ఫీట్లు అని, ఇంకో దగ్గర 90 ఫీట్లు అని, వారి అనుచర గణానికి, ముడుపులు ముట్టిన చోట 85 ఫీట్లని ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాడని దుయ్యబట్టారు. అభివృద్ధి నిధులపై చర్చకు సిద్ధమా? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 18 నెలలు కావస్తున్నా తాము మంజూరు చేసిన నిధులే తప్పా ఏ ఒక్క రూపాయి కూడా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకురాలేదన్నారు. తన కాంట్రాక్టర్ల కోసం పూటకో మాట.. రోజుకో వేషం కడుతూ వివిధ పార్టీలు మారుస్తూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం వాసి కాకుండా ఎక్కడి నుండో వచ్చి మునుగోడు అభివృద్ధి కాకుండా వినాశనం చేస్తున్నాడని ఆరోపించారు. రాజగోపాల్‌రెడ్డి గెలిచిన నాటిను ండి మునుగోడు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పాలని, చండూరు మండలం కేంద్రంలో చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. రాజగోపాల్‌రెడ్డి పెద్ద అబద్దాలకోరు అని, అబద్దాలు చెప్పడంలో ఎవరికైనా పద్మశ్రీ ఇవ్వాలంటే అది గోల్మాల్ గోపాలంకే మొదటగా ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యకర్తల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం కేసీఆర్ నాయకత్వంలో తాము ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేశామన్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా తాము ఇలాంటి దగాకోరు, దౌర్జాజీకి భయపడింది లేదన్నారు. పేద ప్రజల కోసం, పార్టీ కార్యకర్తల కోసం, నాయకుల కోసం ఎంతటి త్యాగానికైనా, పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు మీ అరాచకాలను, ఆకృత్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చండూరు మండల, పట్టణాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్త పార్టీ సతీశ్, చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, చౌటుప్పల్ మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, చండూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ, కౌన్సిలర్లు తోకల వెంకన్న, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, బొడ్డు సతీశ్, పెద్దగోని వెంకన్న, కూరుపాటి సుదర్శన్, తేలుకుంట్ల చంద్రశేఖర్, జానయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్‌కు మహిళా కమిషన్ నోటీసులు



**హైదరాబాద్ :** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్‌కు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 21వ తేదీన గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడే సందర్భంగా ఫిరోజ్ ఖాన్ మహిళల్ని అవమానించేలా పలు వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అతని వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్ విచారణ చేపట్టింది. ఫిరోజ్ ఖాన్ వ్యాఖ్యలు మహిళల పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయని కమిషన్ భావించింది. ఈ మేరకు తను చేసిన వ్యాఖ్యలపై ఈ నెల 4న విచారణకు వచ్చి వివరణ ఇవ్వాలని మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసుల్లో.. 2025 జూన్ 21న హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. ఫిరోజ్ ఖాన్ ప్రకటన మహిళలను కించపరిచేలా, ముఖ్యంగా తెలంగాణ మహిళలను అవమానించేలా ఉందని కమిషన్ గమనించింది. కమిషన్ అటువంటి వ్యాఖ్యలను తీవ్రమైనవిగా, పరువు నష్టం కలిగించేవిగా భావిస్తోంది. అందువల్ల, తెలంగాణ మహిళా కమిషన్ చట్టం, 1998లోని సెక్షన్ 16(1)(%ఎ%) కింద విచారణ ప్రారంభించింది. ఫిరోజ్ ఖాన్ జూలై 4న ఉదయం 11:00 గంటలకు కమిషన్ ముందు తప్పకుండా హాజరు కావాలని, ఈ విషయానికి సంబంధించిన అన్ని సంబంధిత పత్రాలను సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తెలంగాణలోని మహిళల గౌరవం, హక్కులను కాపాడటానికి కట్టుబడి ఉంది అని పేర్కొంది.

# కార్మికులను మోసం చేస్తున్న కేంద్రం



**చర్లపల్లి, జూలై 2 :** కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతూ కార్మికులను మోసం చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని సురానా చౌరస్తా వద్ద ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాసులు, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని, ముఖ్యంగా మహిళలకు రాత్రి సమయంలో డ్యూటీలు విధిస్తున్నారన్నారు. జులై తొమ్మిదవ తేదిన నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులతో పాటు అన్ని వర్గాల వారు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పించేందుకు కార్మిక సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. పారిశ్రామికవాడలోని కార్మికులు విధిగా సమ్మెలో పాల్గొన్ని కార్మికుల హక్కులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు, సత్యనారా యణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు ప్రవీణ్, ఐఎఫ్‌టీయూ నాయకుడు శ్రీనివాస్, ఎపిరాక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మణికంఠ, వివిధ యూనియన్‌ల నాయకులు బాల్‌రాజు, రవీందర్‌రెడ్డి, నర్సింహ్మా, పి.శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్, సంతోష్, అదాం, నరసమ్మలతో పాటు వివిధ పరిశ్రమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లకు నెల వారీ టార్గెట్లు




**జూబ్లీహిల్స్, జూలై 2 :** ఆస్తి పన్ను వసూళ్లకు నెలవారీ టార్గెట్లు విధిస్తున్నారు. గతంలో ఏడాదికి ఒకసారి ఇచ్చే టార్గెట్లను ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నెలకోసారి ఇస్తున్నారు. దీంతో ఒక్క ట్యాక్స్ కలెక్షన్‌కు మాత్రమే పరిమితం కాకుండా.. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాలు, కార్యక్రమాలలో భాగస్వాములవుతున్న సిబ్బంది భారీ లక్ష్యాలతో బెంబేలెత్తుతున్నారు. దీంతోపాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సింహభాగం వున్న యూసుఫ్‌గూడా సర్కిల్‌లో ట్యాక్స్ కలెక్షన్ సిబ్బందిని రానున్న అసెంబ్లీ ఎన్నికల పనులకు కూడా వినియోగిస్తుండడంతో కొండంత టార్గెట్లను చూసి బేంబేలెత్తే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నెలలో ఎర్లీబర్డ్ ఆఫర్ ఇచ్చిన జీహెచ్ఎంసీ యూసుఫ్‌గూడా సర్కిల్‌కు రూ. 15.01 కోట్ల టార్గెట్ ఇచ్చింది. ఇందులో 5 శాతం రిబేట్ ఇవ్వడంతో రూ. 10.45 కోట్లు వసూలైంది. అయితే అ తరువాత ఆఫర్‌లు లేకపోవడంతో మే నెలలో రూ. 7.85 కోట్లు.. జూన్ నెలలో రూ. 8 కోట్లు టార్గెట్ ఇచ్చినప్పటికి అంతంత మాత్రమే వసూలైంది. గతేడాది రూ. 33 కోట్లుగా ఉన్న యూసుఫ్‌గూడా సర్కిల్ ఆస్తి పన్ను లక్ష్యం ఒక్కసారిగా రూ. 140 కోట్లుగా పెంచారు. ఆ తరువాత సాంకేతిక కారణాలతో ఆస్తి పన్ను లక్ష్యం పెరిగి ఉండవచ్చని టార్గెట్ తగ్గించారు. అయితే ఈ ఏడాది నెలవారీ ఇచ్చే టార్గెట్లతో ఆస్తి పన్ను లక్ష్యం రూ.100 కోట్లకు దాటుతుందన్న అంచనా కనబడుతుంది. దీంతో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఈ టార్గెట్లు చూసి భయపడి పోతున్నారు. ఆయా సిబ్బందిని కేవలం ఆస్తి పన్ను వసూలుకే వినియోగించినా వారికి విధించిన టార్గెట్లు వసూలవుతాయో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# భూ సమీకరణకు కొత్త చట్టం సరికొత్త నిబంధనలతో రూపకల్పన



**హైదరాబాద్ :** భూ సమీకరణ పథకం (ల్యాండ్ పూలింగ్ స్కీమ్)కు మరిన్ని సంస్కరణలను జోడించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. విస్తరిత హెచ్ఎండీఏ పరిధిలో అమలు చేయనుంది. భూ సమీకరణ పథకం-2017తో ఆశించిన ప్రయోజనాలు నెరవేరకపోవడంతో ఆస్థానంలో సరికొత్త చట్టాన్ని తీసుకురావాలని భావిస్తోంది. సరికొత్త నిబంధనలు, మార్గదర్శ కాలతో ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ (ఎల్‌పీఏడీ) అనే ముసాయిదా చట్టాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి ఓ కన్సల్టెన్సీని నియమిం చేందుకు హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది. పట్టాభూములకే అవకాశంఅభివృద్ధి అనేది ఒకే ప్రాంతానికి పరిమితమవ్వకుండా ఔటర్ అవతల మినీ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ స్కీమ్-2017 తీసుకువచ్చింది. అయితే దానికి ఆశించిన స్పందన రావడం లేదు. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌ను 733 ఎకరాలతో ల్యాండ్ పూలింగ్ స్వరాష్ట్రంలోనూ ఎనిమిదేళ్ల క్రితం తీసుకొచ్చారు. నాటి చట్టం ప్రకారం ఇన్ముల్ నర్వ (95 ఎకరాలు), లేమూరు (84 ఎకరాలు)లో లే అవుట్‌లు అభివృద్ధి చేయగా, ప్రతాపసింగారం (110 ఎకరాలు)లో పనులు చేపట్టాల్సి ఉన్నది. ఈ స్కీమ్ వచ్చిన ఎనిమిదేళ్లలో మూడు ప్రాంతాల్లో 289 ఎకరాలే సేకరించారు. 2017లో ఉన్న కొన్ని నిబంధనలు ప్రభుత్వానికి, రైతులకు ఇబ్బందికరంగా మారాయి. కేవలం పట్టా భూములకే అవకాశం కల్పించారు. అసైన్డ్, సీలింగ్ భూములు సేకరించే అవకాశం లేదు. ఇతర రాష్ట్రాల్లో ఉపయుక్తంగా..దేశంలోని పలు నగరాల్లోని మారింది. ప్రధానంగా మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్‌తదితర రాష్ట్ర ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌కు నోటిఫికేషన్ వేయగానే రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చి పరిహారంగా మరోచోట అభివృద్ధి చేసిన మరింత భూమిని తీసుకుంటున్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం హెచ్ఎండీఏ పరిధిలో మినహా రాష్ట్రంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ను అమలు చేయలేదు. హెచ్ఎండీఏ పరిధిలో కూడా ఆశించిన ప్రయోజనాలు నెరవేరలేదు. కొత్త నిబంధనలతో చట్టంరాష్ట్రం మొత్తం కాకుండా విస్తరించిన హెచ్ఎండీఏ పరిధి 10,472 చదరపు కిలోమీటర్లలో ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి అధికారులు సరికొత్త సంస్కరణలను తీసుకొస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ల్యాండ్‌పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. హెచ్ఎండీఏ పరిధిలో జాతీయ, రాష్ట్రీయ రహదారులతో పాటు ప్రధాన తీసుకురావాలని భావిస్తోంది. ఈ చట్టానికి అవసరమైన నియమాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి ఓ కన్సల్టెన్సీని ఆదేశాలిచ్చింది. విస్తరించిన హెచ్ఎండీఏ పరిధిని ఆధారంగా చేసుకొని ల్యాండ్‌పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ ముసాయిదా చట్టం ఉండాలని, ఈ చట్టానికి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సూచించినట్లు తెలిసింది. ముసాయిదా చట్టానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయడానికి హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కన్సల్టెన్సీ నియామకానికి చర్యలు చేపట్టారు. ఆరు నెలల్లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టెండర్ నోటిఫికేషన్‌లో నిర్ణయించారు. శివారు ప్రాంతాల్లో ల్యాండ్ బ్యాంక్ పెంచడానికి, టౌన్‌షిపలను తీసుకురావడానికి ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ (చట్టం) ఉపయుక్తంగా మారుతుందని హెచ్ఎండీఏ అధికారులు అభిప్రాయపడుతున్నారు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విద్యార్థిని ట్రాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన లేడీ టీచర్



**ముంబై:** ఒక స్టూడెంట్‌ను లేడీ టీచర్ ట్రాప్ చేసింది. అతడికి ఆందోళన తగ్గించే మందులు ఇచ్చి ఏడాదిగా అత్యాచారానికి పాల్పడింది. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు అతడ్ని ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. దీంతో పేరెంట్స్ ఫిర్యాదుతో ఆ ఉపాధ్యాయురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ప్రముఖ విద్యా సంస్థలో 40 ఏళ్ల లేడీ టీచర్ ఇంగ్లీష్ బోధిస్తున్నది. వివాహిత అయిన ఆమెకు పిల్లలు కూడా ఉన్నారు.కాగా, 2023 డిసెంబర్‌లో స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా డ్యాన్స్ బృందంలో ఉన్న 11వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల మగ విద్యార్థి పట్ల ఆ ఉపాధ్యాయురాలు ఆకర్షితురాలైంది. 2024 జనవరిలో లైంగిక సంజ్ఞలతో అతడ్ని కవ్వించింది. అయితే తొలుత ఆ విద్యార్థి ఆసక్తి చూపలేదు. ఆ లేడీ టీచర్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో తన ఫ్రెండ్ సహాయాన్ని ఆమె కోరింది. ఆ విద్యార్థితో ఆమె మాట్లాడింది. మధ్యవయసు మహిళలు, టీనేజ్ అబ్బాయిల మధ్య సంబంధాలు చాలా సాధారణమని చెప్పింది. దీంతో లేడీ టీచర్‌ను కలిసేందుకు అతడు అంగీకరించాడు. మరోవైపు ఆ విద్యార్థిని ఉపాధ్యాయురాలు కారులో ఒకచోటకు తీసుకెళ్లింది. బలవంతంగా అతడి బట్టలు విప్పి లైంగికంగా వేధించింది. కొన్ని రోజులపాటు ఆ విద్యార్థి ఆందోళన చెందగా యాంటీ యాంగ్జైటీ మాత్రలు ఇచ్చింది. ఆ తర్వాత ఆ స్టూడెంట్‌ను ముంబైలోని ఫైవ్‌స్టార్ హెూటల్స్, ఎయిర్‌పోర్ట్ సమీపంలోని స్టార్ హెూటల్స్‌కు చాలాసార్లు కారులో తీసుకెళ్లింది. అతడికి మద్యం తాగించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడింది.కాగా, ఆ విద్యార్థిలో మార్పును అతడి పేరెంట్స్ గమనించారు. అతడ్ని నిలదీయగా లేడీ టీచర్‌తో ఉన్న రిలేషన్ గురించి చెప్పాడు. అయితే తమ కుమారుడి చదువు ప్రభావితం కాకుండా ఉండేందుకు కొంతకాలం వారు మౌనంగా ఉన్నారు. 12వ తరగతి బోర్డు పరీక్షల తర్వాత ఆ విద్యార్థి ఆ స్కూల్ నుంచి వెళ్లిపోయాడు. అయితే తన పనిమనిషి ద్వారా అతడ్ని ఆ టీచర్ సంప్రదించింది. తనను కలవాలని చెప్పింది.మరోవైపు ఈ విషయం తెలిసిన విద్యార్థి తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయురాలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో చట్టంతోపాటు పిల్లల సంరక్షణ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు తర్వాత ఆ లేడీ టీచర్‌ను అరెస్ట్ చేశారు. ఆమె వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ ఉపాధ్యాయురాలికి సహకరించిన ఆమె ఫ్రెండ్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# 36 వేల అడుగుల ఎత్తు నుంచి అకస్మాత్తుగా జారిన విమానం



**జపాన్** విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా జపాన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన ఓ విమానం సాంకేతిక సమస్య కారణంగా 36 వేల అడుగుల ఎత్తు నుంచి ఒక్కసారిగా కిందకు జారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం ఒక్కసారిగా వేల అడుగుల నుంచి కిందకు జారడంతో ప్రయాణికులు స్పృహ కోల్పోయే ప్రమాదం ఉండటంతో సిబ్బంది వారికి ఆక్సిజన్ మాస్కులను అమర్చారు.సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ప్రకారం.. జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానం జూన్ 30న చైనాలోని షాంఘై ఎయిర్‌పోర్ట్ నుంచి జపాన్‌లోని టోక్యోకు బయల్దేరింది. విమానం దాదాపు 36 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానం పది నిమిషాల్లోనే 10,500 అడుగుల కంటే తక్కువ ఎత్తుకు వేగంగా జారింది. ఆ సమయంలో విమానంలో 191 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం ఒక్కసారిగా కిందకు జారడంతో అందులోని ప్రయాణికులు స్పృహ కోల్పోయే ప్రమాదం ఉండటంతో.. సిబ్బంది ఆక్సిజన్ మాస్కులను అమర్చారు.అయితే, పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని నియంత్రణలోకి తెచ్చుకున్నారు. అనంతరం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు పరిస్థితిని వివరించి విమానాన్ని ఒకాసాలోని కాన్సాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. అక్కడ విమానం సేఫ్‌గా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన అనంతరం ప్రయాణికులు తమకు ఎదురైన ఈ భయానక అనుభవాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇక ప్రయాణికులకు ఎయిర్‌పోర్ట్‌లో వసతి కల్పించిన అధికారులు.. మరో విమానంలో వారిని గమ్య స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# రూల్స్‌కు విరుద్ధంగా ఉన్న ఆ కారు నాకొద్దు, ఫైన్ వేయండి



**ఉత్తర్‌ప్రదేశ్** చాలామంది ఓపికపట్టలేక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తారు. ఆపైన చలాన్‌లు ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తారు. అయితే యూపీ కి చెందిన ఓ మంత్రి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. తనకు కేటాయించిన ఓ కారు నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో ఆ కారులో వెళ్లేందుకు నిరాకరించారు. అంతేగాక ఆ కారుకు జరిమానా విధించాలని పోలీసులను కోరారు. ఈ మేరకు ఏకంగా వారణాసి పోలీస్ కమిషనర్ కే లేఖ రాశారు.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తర్‌ప్రదేశ్ సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి అసిమ్ అరుణ్ఇటీవల వారణాసిలో పర్యటించారు. ప్రొటోకాల్ ప్రకారం ఈ పర్యటన కోసం అధికారులు ఆయన ఇన్నోవా కారును కేటాయించారు. ఆ కారుపై నిబంధనలకు విరుద్ధంగా బుగ్గ లైట్ ఉండటంతో మంత్రి ఆ కారులో వెళ్లేందుకు నిరాకరించారు. విషయాన్ని వారణాసి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. రూల్స్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆ కారుపై జరిమానా విధించాలని కోరుతూ లేఖ రాశారు.'రూల్స్ ప్రకారం కారుపై నీలం రంగు బుగ్గ లైట్లు ఉండకూడదు. వాటిపై కోర్టు నిషేధం ఉంది. అయినప్పటికీ చాలామంది తమ పరపతి చూపించుకోవడానికి ఇలాంటి లైట్లు, స్టిక్కర్లు వినియోగిస్తున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి' అని మంత్రి తన లేఖలో కోరారు. వారణాసిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఓ సదస్సులో పాల్గొనడానికి మంత్రి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మంత్రి అరుణ్ మాజీ ఐపీఎస్ అధికారి. ఆయన తండ్రి కూడా గతంలో యూపీ డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు.


# చైనా పాత్రను కొట్టిపారేసిన దలైలామా



**న్యూఢిల్లీ:** బౌద్ధ మత గురువు దలైలామా) కీలక ప్రకటన చేశారు. దలైలామా సంప్రదాయం తన తర్వాత కూడా కొనసాగనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తనతో దలైలామా వ్యవస్థ ఆగిపోదన్నారు. ప్రస్తుతం ఉన్న 14వ దలైలామా అసలు పేరు టెంజిన్ గ్యాస్టో. టిబెట్ ఆయన స్వంత దేశం. తన తదనంతరం కాబోయే దలైలామా ఎంపికలో డ్రాగన్ దేశం చైనా పాత్ర ఏమాత్రం ఉండబోదని ఆయన అన్నారు. భవిష్యత్తు పట్టాభిషే కాన్ని దలైలామాకు చెందిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు చూసు కుంటుందన్ని ఆయన తెలిపారు.దలైలామా వ్యవస్థ అంశంలో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ లేదని ఆయన ఆఫీసు ఓ ప్రకటనలో పేర్కొన్నది. హిమాచల్ ప్రదేశ్‌లోని మెక్‌లి యోడ్‌గంజ్‌లో జరిగిన బౌద్ధ మతస్థుల మూడు రోజుల కాన్ఫరె న్స్‌లో ఈ ప్రకటన చేశారు. ఈ సమావేశానికి ఎంతో మంది బౌద్ధ మత ప్రముఖులు, విద్యావేత్తలు హాజరయ్య రయ్యారు. దలైలామా వ్యవస్థ కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు టెంజిన్ తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన బౌద్ధ సంఘాలు చేసిన విజ్ఞాపన మేరకు దలైలామా ఈ నిర్ణయం తీసుకున్నారు. గత 14 ఏళ్ల నుంచి దీనిపై ఎటువంటి బహిరంగ చర్చ జరగలేదన్నారు. 2011, సెప్టెంబర్ నుంచి దలైలామాకు ఇదే రకమైన మెసేజ్‌లు వస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత దలైలామాకు 90 ఏళ్లు నిండిన నేపథ్యంలో.. అధికార మార్పు అంశంపై బౌద్ధ వర్గాల్లో చర్చజరుగుతోంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం జూలై ఆరో తేదీన దలైలామాకు 90 ఏళ్లు పూర్తి కానున్నాయి. టిబెట్ క్యాలెండర్ ప్రకారం మాత్రం ఆయనకు జూన్ 30వ తేదీనే 90 ఏళ్లు నిండాయి. తనకు 90 ఏళ్లు నిండిన తర్వాత టిబెట్‌లోని బౌద్ధ సంప్రదాయానికి చెందిన లామాలను సంప్రదిస్తానని, టిబెట్ బుద్ధిజంతో లింకున్న ప్రతి ఒక్కరితో దలైలామా వ్యవస్థ గురించి చర్చించనున్నట్లు ఆయన చెప్పారు.భవిష్యత్తు దలైలామాకు చెందిన నియామక ప్రక్రియ గురించి 2011, సెప్టెంబర్ 24వ తేదీన జారీ చేసిన స్టేట్మెంట్‌లో ఆ విధానం క్లియర్‌గా ఉందన్నారు. కొత్త దలైలామా నియమాక అధికా రాలు.. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టులో ఉన్న సభ్యుల వద్ద ఆ బాధ్యత ఉన్నట్లు తెలిపారు. దలైలామా వారసత్వంలో ఉన్న ధర్మ రక్షకులను కలుసుకుని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు ందన్నారు. ప్రాచీన సంప్రదాయానికి తగినట్లు శోధించి .. భవిష్యత్తు దలైలామా ప్రకటన చేయాలన్నారు. కాబోయే దలై లామాను ఎంపిక చేసే అధికారం కేవలం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ దీంట్లో జోక్యం చేసుకునే వీలులేదన్నారు.దలైలామా సంప్రదాయ కొనసాగింపు అంశంలో.. చైనా నుంచి ఎవర్నీ ఎంపిక చేయరాదు అన్న నిబంధన కూడా ఉన్నది. 2011, సెప్టెంబర్ 24 నాటి ప్రకటనలో ఈ విషయం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ నుంచి చైనాను దూరం పెట్టాలని అమెరికా, భారత్ భావిస్తున్నాయి. కానీ 1949 నుంచి చైనా ఆక్రమణలో టిబెట్ ఉన్న విషయం తెలిసిందే

# 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు

## మేకలు మేపుతున్న మహిళపై సామూహిక లైంగిక దాడి



**భువనేశ్వర్:** బీజేపీ పాలిత ఒడిశాలో మహిళలపై లైంగిక దాడులు కలకలం రేపుతున్నాయి. 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు జరిగాయి. తాజాగా మేకలు మేపుతున్న మహిళపై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో ఆ రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. జూలై 1న బర్గఢ్ జిల్లా బైరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మహిళ, భలుమారా అడవి ప్రాంతంలో మేకలు మేపుతున్నది. ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితులైన భజమాన్ భోయ్, సునంద పిహూను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, బీజేపీ పాలిత ఒడిశాలో 17 రోజుల్లో ఏడు అత్యాచారాలు జరుగడం ఆందోళన రేపుతున్నది. జూన్ 28న గంజాం జిల్లాలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై దూరపు బంధువు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఫిర్యాదుతో 22 ఏళ్ల నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 25న అదే జిల్లాలో 17 ఏళ్ల బాలికపై క్లినిక్ యజమాని లైంగిక దాడికి పాల్పడ్డాడు.మరో కేసులో మయూర్‌భంజ్ జిల్లాలో ఆలయం నుంచి ఇంటికి తిరిగి వస్తున్న యువతి సామూహిక అత్యాచారానికి గురైంది. జూన్ 19న అదే జిల్లాలో 31 ఏళ్ల మహిళపై నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.జూన్ 18న కియోంఝర్ జిల్లాలో ఇంటి సమీపంలోని వరి పొలంలో 17 ఏళ్ల బాలిక మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. జూన్ 15న గోపాల్‌పూర్ సముద్ర తీరంలో కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది.

# ప్రభుత్వ నిర్ణయాలతో స్వర్ణకారులకు ఉపాధి కరువు



**రామన్నపేట జులై 02 :** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో స్వర్ణకారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని యాదాద్రి భువనగిరి స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెగంటి వెంకటేశ్వరాచారి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బుధవారం రామన్నపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి వృత్తులకు చేయూతను అందించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరాలుగా కుల వృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా ఉపాధి కోల్పోయి స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తెలిపారు. ఈ తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకుని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, చోల్లేటి చంద్రశేఖర్ చారి, మారోజు రాఘవాచారి, శుభకోటి, శశి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

# అనంతగిరిగుట్టలో యువకుడు ఆత్మహత్య



**వికారాబాద్ టౌన్, జూలై 2 :** అనంతగిరిగుట్టలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వనపర్తి జిల్లా గోపాల్ పూర్ మండలం ఏరుట్ల గ్రామానికి చెందిన రమేష్ (32) హైదరాబాద్ లో ఒక కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ ఉండేవాడు. సోమవారం స్నేహితులతో అనంతగిరి వెళ్తున్నానని చెప్పి వచ్చినట్లు సమాచారం. స్నేహితులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.మృతుని కుటుంబ సభ్యులు అనంతగిరికి విచ్చేసి పార్కింగ్ లో వాహనం గుర్తించి వికారాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చి పర్యాటక ప్రాంతం అనంతగిరి ఫారెస్ట్ పార్కింగ్ వద్ద ఫారెస్ట్ వారితో తెలుసుకోవడంతో మృతుని బైక్ పార్క్ చేసి సోమవారం వాటర్ ఫాల్ ప్రాంతంకు వెళ్లి ఎంతకు రాకపోవడంతో ఫారెస్ట్ సిబ్బంది వాహనం నెంబర్ ఆధారంగా కుటుంబీకులకు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేసినమని వారు పేర్కొన్నారు.ఈ సమాచారంతో కుటుంబీకులు మంగళవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో అతని వద్ద గల సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసు వారితో వెతికినా వాతావరణం అనుకూలించకపోవడంతోఎలాంటి సమాచారం దొరకలేదు. బుధవారం ఉదయం. కుటుంబీకులు పోలీసులు వెతుకుతున్న క్రమంలో వెతుకుతుండగా చెట్టుకు ఉరేసుకొని కనిపించడంతో. సంఘటన వద్ద పరిశీలించిన అనంతరం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# శాఖల మధ్య సమన్వయ లోపం.. ప్రజలకు శాపం



**అంబర్‌పేట, జూలై 2 :** జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ రెండు శాఖల మధ్య సమన్వయలోపం ప్రజలకు శాపంగా మారుతోంది. ఈ రెండు శాఖల అధికారులు సమస్య తమది కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటుండడంతో అక్కడి ప్రజలకు పాలుపోవడం లేదు. కాదుకదా.. సమస్య తీరడం లేదు. కష్టాలు తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితి బాగ్అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్ కాలనీ, గాయత్రి టవర్స్ వద్ద దాపురించింది. వివరాలు ఇలా ఉన్నాయి.ఈ గాయత్రి టవర్స్ వద్ద గత 15 రోజుల నుంచి డ్రైనేజీ మురుగు మ్యాన్‌హెూల్ నుంచి పొంగి రోడ్డు పైకి వస్తున్నది. ప్రతి రోజు ఉదయం డ్రైనేజీ మ్యాన్‌హెూల్ నుంచి పొంగిన మురుగు ఒక దగ్గర చేరి చిన్నపాటి మడుగులా తయారవుతున్నది. దీంతో అటు నుంచి రాకపోకలు సాగించే స్థానికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగుతో దుర్వాసన వెదజల్లుతున్నది. ఈ సమస్యను స్థానికులు అటు జీహెచ్ఎంసీ, ఇటు వాటర్‌వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా తమది కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు చెబుతున్నారు. వాటర్‌వర్క్స్ కు చెందిన మురుగు వచ్చి నాలాలో చేరుతుందని, అందుకే మురుగు బయటకు వస్తుందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతుండగా.. తమకు చెందిన డ్రైనేజీ మురుగును ప్రతి రోజు ఎయిర్‌టెక్ మిషన్‌తో తొలగిస్తున్నామని.. నాలాలో పూడికతీయకపోవడంతో మురుగు నిలిచిపోయి వెనక్కు వస్తుందని వాటర్‌వర్క్స్ అధికారులు అంటున్నారు. ఈ రెండు విభాగాల అధికారులు కూడా సమస్యను పరిష్కరించకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వానాకాలం కావడంతో మురుగులో తాము బయటకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. దీనికి తోడు చెత్తాచెదారం అక్కడే పడేస్తున్నారు. అది కూడా మరో సమస్యగా మారింది. ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు ఎన్నసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడలేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని కోరుతున్నారు.

# రాజకీయ ఒత్తిళ్లకు....



**కోల్ సిటీ , జూలై 2:** గోదావరిఖని నగర నడిబొడ్డు పోచమ్మ మైదానం ఖాళీ స్థలంలో రాత్రికి రాత్రే వెలిసిన నిర్మాణాల తొలగింపులో రాజకీయ ఒత్తిళ్లకు రామగుండం కార్పొరేషన్ అధికారులు ఆరోపణలను మూటగట్టుకుంటున్నారు. అక్కడ పూర్తి స్థాయిలో తొలగించకుండా చివరి వరుసలో గల మూడు గదులను మాత్రం వదిలిపెట్టారు.ఇక్కడే అధికారుల వెనుకడుగుపై పలువురు అనేక విధాలుగా చర్చించుకుంటున్నారు. కూల్చివేసిన ఆ దుకాణాల పక్కనే ఉన్న మరో మూడు నిర్మాణాలు మాత్రం ఎందుకు వదిలిపెట్టారనేది అంతు చిక్కడం లేదని వాపోతున్నారు. కేవలం రాజకీయ నాయకుల పలుకుబడి ఉండటం వల్లే వాటికి మినహాయింపు ఇచ్చారా..? అని పలువురు బాధితులు ప్రశ్నిస్తున్నారు. దుకాణాల కూల్చివేత సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను ఇక్కడ కట్టుకోమంటేనే కట్టుకున్నామని బాధితులు బాహాటంగానే తమ గోడును వెల్లబోసుకున్నారు.

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు





జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళు తుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జిఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జిఎస్టీపై నోరు మెాఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జిఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జివిస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జివిస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జివిస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా

# డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

- వ్యవసాయాను బంధ రంగాలకు దక్కని ఊరట
- నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు



**న్యూఢిల్లీ,జులై2:** దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.



# వరుస గుండెపోటు మరణాలు

- కోవిడ్ వ్యాక్సినలతో సంబంధం లేదు
- పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జులై2:** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు‘ అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.‘భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

- ఆందోళనలు రాకుండా ముందే చర్యలు
- నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశాం



**న్యూఢిల్లీ,జులై2:** బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రియ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించు కున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కర్నూలు- ఉల్చాల రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన డివైఎఫ్ఐ బృందం



**కర్నూలు :** ఇళ్ల నిర్మాణం కోసం వాడే 8mm కడ్డీలు,నాసిరకం ఇసుక,సరిపడా సిమెంటు లేకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపించింది.బలమైన ఐరన్ నాణ్యత కలిగిన ఇసుక సరిపడ మంచి సిమెంట్ తో బలమైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, నాసిరకం పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పరిశీలన బృందంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర మండల నాయకులు ప్రకాష్ అంజి గ్రామ నాయకులు రాము విశ్వనాథ్ సుధాకర్ రఘువరన్ హరి మద్దిలేటి పాల్గొన్నారు డివైఎఫ్ఐ ఉల్చాల గ్రామ కమిటీ

## జిల్లాలో ఏర్పాటు చేసే వివిధ ప్రగతి పనులకు మరియు పరిశ్రమల కు భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్



**అనంతపురం ప్రతినిధి: 02:** పిజిఆర్ఎస్ అర్జీలను సంభందిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రగతి పనులకు మరియు పరిశ్రమలకు అవసర మగు భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్,ఈ సర్వే,ఆధార్ సీడింగ్,ఆడంగల్ కరప్షన్,ఆర్ ఓ ఆర్,వెబ్ ల్యాండ్, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లు తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల పరిశ్రమలకు మరియు వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాల న్నారు. జిల్లాలో ఎక్కవ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనులు చేయించాలని, పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండల తహసీల్దారులు,సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి వెళ్లాలి పరిశీలిం చినట్లు క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు ఉండాలన్నారు, సర్వే ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి పీజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి అందుకు సంబంధించిన ఆధారాలు అందించాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అర్జీదారుల అందజేసిన అర్జీలకు సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్ ని గడువు లోగా పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆదేశించారు.నాణ్యతతో రీ సర్వే పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల కలెక్టరేట్ సెక్షన్ సూపరిం టెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తదితరులు పాల్గొన్నారు.ద

## పామిడి మండల కేంద్రంలో సిపిఐ మహిళా సంఘం నూతన శాఖ కమిటీ ఏర్పాటు



**అనంతపురం ప్రతినిధి: 02:** పామిడి మండల కేంద్రంలోని కాగితాల వీధిలో సిపిఐ మహిళా సంఘం నూతన శాఖ కమిటీని నియోజవర్గ మహిళా అధ్యక్షులు సారంబి ఆధ్వర్యంలో ఐదు మంది తోనూతన శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది పావని శాఖ కార్యదర్శిగా మస్తానమ్మ సహాయ కార్యదర్శిగా దిల్సా బేగం ను ఎన్నుకోవడం జరిగింది చౌడమ్మ లక్ష్మీ ఆదిలక్ష్మి లను శాఖ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

## జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు



**ఆదోని :** జూలై 7వ తేదీ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలి కపటి దొడ్డన్నగేరి గ్రామ కమిటీల సమావేశంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు 02.07.2025.న కర్నూలు జిల్లా ఆదోని మండలం కపట్టి, దొడ్డనకేరి గ్రామం లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి గ్రామ కమిటీ నిర్మాణం కొరకు ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ పి మనోజ్ మాదిగ కో ఇన్చార్జ్ బండారి గిడ్డయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కర్నూలు జిల్లా ఇన్చార్జి పులికుంట్ల గోపి మాదిగ మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలని గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నూతన నిర్మాణం ఆదోని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కమిటీలు ఎన్నుకోవాలని మాట్లాడటం జరిగింది,ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేసి సాధించింది,అదేవిధంగా గ్రామ కమిటీల సమావేశంలో నూతన గ్రామ కమిటీల గౌరవ సలహాదారుడు ఈరన్న గౌరవ అఅధ్యక్షులు షేకన్న అధ్యక్షులు బి. బాలస్వామి. ఉపాధ్యక్షులు సుందర్ రాజు ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ ప్రచార కార్యదర్శి రాజు కోశాధికారి బాలరాజు కార్యదర్శి కేడి రవి కార్యవర్గ సభ్యులు మోహన్ జీవన మునిస్వామి చిన్న ఈరన్న శాంతరాజు కపటి గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి కార్యదర్శి మరి దాసు కార్యవర్గ పాలు.ను ఎన్నుకోవడం జరిగింది

## 30 సంవత్సరాల తర్వాత సొంత కుటుంబానికి చేరిన యువకుడు

**సబ్ కలెక్టర్ చరవతో 24 గంటల్లో కుటుంబానికి చేరిన యువకుడు వీరేష్ జనార్ధన్.**
**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని :** 30 సంవత్సరాల తర్వాత సొంత కుటుంబానికి చేరిన యువకుడు వివరాలు వెళితే ఆదోని పట్టానికి చెందిన వీరేష్ గత 30 సంవత్సరాల క్రితం 4 సంవత్సరాల వయసులో రైల్లో తప్పిపోయి తమిళనాడులో ప్రత్యక్షమయ్యాడు. అక్కడ బోర్డింగ్ లో కొద్దిరోజులు నివసించి. అక్కడనుండి ముంబై లోని అనాధాశ్రమమునకు బదిలీ చేశారు. అక్కడే పదవ తరగతి వరకు చదువుకొని హోటల్లో వెయిటర్ గా పనిచేస్తున్నాడు. ఎప్పటికైనా సొంత వారిని కలుస్తానన్న ఆశ తగ్గలేదు. కేవలం అతనకు నానమ్మ అంజనమ్మ, నాన్న జనార్ధన్, ఊరు ఆదోని అని మాత్రమే తెలుసు.ఈ నేపథ్యంలోనే గత రెండు రోజుల నుంచి ఆదోని లో తిరుగుతున్న ఎటువంటి కుటుంబ సభ్యుల సమాచారం అందలేదు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉన్నదని సమాచారం తెలుసుకొని ఆదోని సబ్ కలెక్టర్ గారికి తనకు జరిగిన విషయాన్ని తెలియజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ ఫోన్ ద్వారా వీరేష్ వివరాలు తెలియజేసారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఉండే సచివాలయాల్లో మరియు సామాజిక మాధ్యమం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రకటన విడుదల చేశారు. ప్రకటనల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న మేనత్త భర్త అయినా జగదీష్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. జగదీష్ విషయాలను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని తాసిల్దార్ వారికి మరియు మున్సిపల్ కమిషనర్ గారికి సబ్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా వీరేష్ వారి అమ్మ వీరేష్ పుట్టిన సంవత్సరం లోపల మరణించిందని,వీరేష్ తండ్రి అనారోగ్యంతో 2008 సంవత్సరంలో మరణించాడని అలాగే వారి నానమ్మ అంజనమ్మ 2011వ సంవత్సరంలో మరణించారని తెలిపారు వారి కుటుంబ సభ్యులలో వారి మేనత్త లక్ష్మి (చిట్టెమ్మ) మాత్రమే జీవించారని ప్రస్తుతం వారు కర్నూలు నగరంలో నివసిస్తున్నారని విచారణలో తెలిపారు. చిన్నప్పుడు తను నివసించిన ప్రదేశాల్లో మేనత్త భర్త అయినా జగదీష్ తీసుకెళ్లి చూపించాడు. చూసిన వీరేష్ ఇవన్నీ నిజమేనని వీరు నా రక్త సంబాధికులే అని వీరేష్ అధికారులకు తెలిపారు ఈ సందర్భంగా వీరేష్ జనార్ధన్ మాట్లాడుతూ... సబ్ కలెక్టర్ గారికి నేను చిన్న వయసులో తప్పిపోయాను, 30 సంవత్సరాలు అయిందని నా కుటుంబ సభ్యులను చూపించాలని ప్రజా సమస్య పరిష్కారాల వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమస్యను తెలపగా సంబంధిత అధికారులకు ఆదేశించి, 24 గంటల్లోపే నాయొక్క కుటుంబ సభ్యుల చెంతకు తీసుకొచ్చిన సబ్ కలెక్టర్ కి, మరియు, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, రెవెన్యూ, మీడియా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మేనత్త భర్త అయినా జగదీష్ మాట్లాడుతూ...వీరేష్ కొరకు చాలా రోజులుగా వెతికాము కానీ ఎటువంటి సమాచారం లేదు, 30 సంవత్సరాల తర్వాత వీరేష్ మమ్మల్ని వెతుక్కుంటూ రావడం చాలా భావిద్వేగానికి గురై సంతోషం గా ఉన్నది. వీరేష్ మా వరకు తీసుకొని వచ్చిన ప్రభుత్వ అధికారులకు మరియు మీడియా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో వీరేష్ మరియు వారి కుటుంబ సభ్యులతో కలసి సబ్ కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## శ్రీ కోదండ రామ చెక్కభజన కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగ సాకే హరి పుట్టినరోజులు వేడుకలు

**అనంతపురం ప్రతినిధి: 02:** అనంతపురంలోని ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయంలో సాకే హరి అన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు పేద ప్రజల నాయకుడుగా నిరంతరం పేద ప్రజల సమస్యల పరిస్కారం కోసం శ్రమిస్తున్ననాయకుడు సాకే హరి అన్న గొప్ప నాయకుడు అవుతారని కలల పట్ల కళాకారుల పట్ల అమితమైన అభిమానంతో కళాకారుల సమస్యలపై అనేక సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారని అలాంటి వ్యక్తి సాకే హారన్న అని అలాంటి వ్యక్తి సాకే హరి అని పుట్టినరోజు వేడుకలు మా చెక్కభజన కళాకారుల ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శ్రీ కోదండ రామ చెక్క భజన వ్యవస్థాపకులు అధ్యక్షులు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత అమ్మలదిన్నె కుళ్లాయప్ప, కర్రోళ్ల మల్లికార్జున తెలిపారు.



బుధవారం సాకే హరి 47వ పుట్టిన రోజు సందర్భంగా వివిధ సంఘాల నాయకులు కలసి కేక్ కోసి పట్టు శాలువా పూలహారం తో ఘనంగాసాకే హరన్నను ఘనంగాసన్మానించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యా లపై ఎప్పటికప్పుడు ఖండిస్తూ పోరాటాలు చేశారన్నారు.లక్షలాది మంది పేదలకు ఎనలేని సేవలు చేసిన ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం నిధుల రాకుండా నిలిపితే ఉమ్మడి జిల్లాలో మొట్ట మెదట గళం విప్పిన పోరాట నాయకుడు సాకే హరి అన్న అన్నారు. ఎవరికీ అన్యాయం జరిగిన వెంటనే స్పందించే సాకే హరి అన్న మంచి ఆరోగ్యముతో మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని దేవుణ్ణి కోరుకుంటామన్నారు.ఈ కార్యక్ర మంలో డప్పు కళాకారుడు నాగేంద్ర ఇర్ఫాన్ నాగెంద్ర రవి మధు హరి పాల్గొన్నారు.

## 8న చేతి వృత్తిదారుల సమస్యలపై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా లను జయప్రదం చేయండి లింగమయ్య పిలుపు

**అనంతపురం ప్రతినిధిజులై 02:** ఈనెల 8న చేతి వృత్తి దారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా లను జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సి. లింగమయ్య పిలుపుని చ్చారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి వి హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షులు సి. లింగమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 56 కుల వృత్తుల కార్పోరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చేతి వృత్తి దారులకు హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి ఒక సంవత్సరం గడిచినా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చేతి వృత్తి దారులందరికీ వర్తింప జేయాలని, కులం పేరుతో సామాజిక వివక్షతతో జరిగే దాడుల నుండి కాపాడటా నికి సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొని వచ్చి అమలు చేసి వృత్తిదారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 8వ అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో చేతి వృత్తిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.అప్లై చేసుకున్న చేతి వృత్తి దారులందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా స్వంత పూచికత్తుతో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రూ.2 లక్షలకు తగ్గకుండా సబ్సిడి రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి వాగ్దా నాలతోపాటు సూపర్ సిక్స్ వాగ్ధానాలను చేతి వృత్తి దారులం దరికీ వర్తింపజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. సామాజిక అణిచి వేతతో కులం పేరుతో చేస్తున్న దాడులనుండి కాపాడడా



నికి సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొని వచ్చి అమలు చేసి చేతి వృత్తిదారులకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బంగారు భాష రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు గొర్ల మేకల పెంపకదారుల సంఘం నాయకులు బండివెంకట్రాముడు సిరాము చేతి వృత్తిదారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ నగర అధ్యక్షులు టిసి భూషణ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 4200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి పి డి ఎస్ యూ

**అనంతపురం ప్రతినిధి: 02:** పిడిఎస్యు జిల్లా ప్రధానకార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ షరతులు లేకుండా తల్లికి వందన పథకాన్ని అందరికీ అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని ఈరోజు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, పి డి ఎస్ యు ఉపాధ్య క్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4200 కోట్లు వెంటనే విడు దల చేయాలని ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతా ఉంది గత సంవ త్సరం నుంచి ఈ సంవత్సరం వరకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉండడం వల్ల బీటెక్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు .బీటెక్ కంప్లీట్ అయిన టువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రానందున ఆ ఫీజు మీరు చెల్లించాలని విద్యార్థులను కాలేజీ యాజమాన్యం తీవ్ర ఇబ్బం దులకు గురి చేయడం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశా లలో 2400 కోట్ల మేర ఫీజు నెంబర్స్మెంట్ బకాయిలు ప్రవేశ పెట్టిన,ఇంతవరకు కళాశాల ఖాతాలో పడకపోవడం వల్ల రాబోయే రోజుల్లో ఎంసెట్, డిగ్రీ,పీజీ కౌన్సిలింగ్లు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు పై చదువులు చదవాల లేదా అనే సందిగ్ధంలో ఉన్న పరిస్థితి ఈ పరిస్థితిపై ఆరా తీసి కనీసం కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బకాయిలపై స్పష్టతనివ్వాలి అలాగే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరడం జరుగుతోంది.రాష్ట్రవ్యాప్తంగా 40 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వం నాడు నేడు కింద చేసిన పనులు నిలిచిపోవడం, తరగతి గదులు, సరైన బాత్రూం, మినరల్ వాటర్ సదుపాయాలు పోవడం వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని 15వేల రూపాయలు ప్రతి తల్లికి అందజేస్తామని చెప్పి ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి ఈ పథకాన్ని అమలు




చేస్తామని చెప్పి ఈరోజు షరతుల పేరుతో అనేకమందికి తల్లికి వందనం అమలు చేయని పరిస్థితి మీరు చెప్పిన విధంగానే 13000 కాకుండా 15వేల రూపాయలు ఇవ్వాలని,కోరడం జరు గుతా ఉంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు మెడికల్ విద్య చదువుకోడానికి అడ్డుగా ఉన్న 107 108 జీవోను రద్దు చేయా లని రాష్ట్రంలో 17 నూతన వైద్య కళాశాలలో 80 శాతం పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి వాటిని P4 విధానం తెచ్చి 66 సంవత్సరాలు కార్పొరేట్ ప్రైవేట్ వ్యక్తులకి లీజుకి ఇవ్వాలని నిర్ణయించుకొని 1800 మెడికల్ సీట్లను రద్దు చేయా లని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేక రాయ డం ఒక రకంగా మెడికల్ విద్యని విద్యార్థులకు దూరం చేయ డమే అవుతుంది దీనిపై కూటమి ప్రభుత్వం ఆలోచించి మెడికల్ విద్యనుఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు చేరువ చేసేలాగా నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే రన్ చేయాలని ,107,108 జీవోను రద్దు చేయాలనీ, అలాగే సాంఘిక సంక్షేమ హాస్టల్సలలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియ జేస్తూ ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి బండారు శంకర్,పిడిఎస్ యూ రాయదుర్గం కన్వీనర్ నాయకులు మహేంద్ర,తేజమరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారు

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు.**



**అనంతపురం,** :సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని బుధవారం అనంతపురం లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. 39 వ డివిజన్ లక్ష్మీ నగర్‌లో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి.. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. ఈ ఏడాది కాలంలోనే తొమ్మిది లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చారని 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించా రన్నారు. రానున్న నాలుగేళ్లలో మొత్తం 25 లక్షలు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 5 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అమిలినేని



**శెట్టూరు:** అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సందర్శించారు పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డెస్కులు లేవని విన్నవించగా వారి కోసం 40 లక్షల రూపాయలు తన స్వంత నిధులు వెచ్చించి తెప్పించారు త్వరలోనే పాఠశాలకు అందించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వయంగా వెల్లడించారు.

# పాలసంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక....



**రామన్నపేట:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి పాల సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండ దామోదర్ రెడ్డి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన డైరెక్టర్లుగా మేడమైన కృష్ణ యాదవ్, బండ పులేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన బండ దామోదర్ రెడ్డిని, నూతన డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, డైరెక్టర్లు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్, అక్కినపల్లి నాగేష్, బట్టు నరసింహ యాదవ్, గోగు మాధవి శ్రీశైలం యాదవ్, పోషబోయిన చిన్న నరసింహ యాదవ్, చొప్పరి మల్లేష్ యాదవ్, ఏరబోయిన యాదయ్య యాదవ్, పాల సెంటర్ కార్యదర్శి పున్న ఉపేందర్ తదితరులు అభినందించారు.

# బల్కంపేట ఎల్లమ్మకు బంగారు బోనం



**హరి బౌలి:** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృ కల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం లో అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీలతో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాల యానికి మూడవ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఓడిబియ్యంతో బయలుదేరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో పాటు పాడి పంటలు పచ్చగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే సుపర్ సిక్స్ పథకాల అమలు చేసాం

**ఎమ్మెల్యే అమిలినేని**



**శెట్టూరు:** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం పెరుగుపాళ్యం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్, సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, మండల పార్టీ కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్, హనుమంతరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, మాజీ ఎంపీపీలు మానస, చిత్తప్ప, సర్పంచులు కుమార్, చెన్నకేశవ, సిద్ధారెడ్డి, ప్రభాకర్ రెడ్డి నగేష్, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు..

# కత్తుల వెంకటమ్మకి సీఎం సహాయనిధి చెక్కు

**చెక్కు అందించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు**



**సిద్దిపేట :** తొగుట మండలం లోని వెంకట్రా వుపేట గ్రామానికి చెందిన కత్తుల వెంకటమ్మకి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్. శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశానుసారం 42,500 రూపాయ ల సీఎం సహాయనిధి చెక్కును అంద జేశారు. తాము మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో కృషి చేకూరుతుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, మిద్దె సంతోష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ,స్వామి చరణ్, బాలకృష్ణ,సీనియర్ నాయకులు జంగాపల్లి ఆంజనేయులు, కళ్లెపు రాజు,ముదిరాజ్ సొసైటీ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు..

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా:** బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు.

# ఘనంగా మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్ :** షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరీ రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రీన్ హిల్స్ కాలనీలో ని రవీంద్ర ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ శాలువ కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ మాజీ మంత్రి , మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు నెంటూరీ రవీందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, మల్లా రెడ్డి, బాబు, చండీశ్వర్, రాజు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరు లక్ష్మన్నకు ఘన స్వాగతం..



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మంత్రి అడ్లూరు లక్ష్మన్న రామన్నపేటలో ఆయనకు ఘన స్వాగతం పలకారు. బుధవారం రోజు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం ముగించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశానికి వెళుతున్న సందర్భంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో మొట్టమొదటిసారిగా విచ్చేసిన మంత్రిని మండల నాయకులు అందరూ ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, జినుకల ప్రభాకర్, గోదాస్ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు వనం చంద్రశేఖర్, ఎండి రెహమాన్, ఎండి నాసర్, జిల్లా వెంకటేష్, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, గురజాల అంజిరెడ్డి, ఎండి బషీర్ బేగ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, ఎండి కరీముద్దీన్, గురుకు శివ, లెంకల ప్రవీణ్, ఎండి రిజ్వాన్, బొడ్డు సురేందర్, గోదాసు శ్రీమన్నారాయణ, కేశవదాస్ వెంకటేష్, కొత్తపెల్లి అబ్రహం కుమార్, లవణం సాయి, రాపోలు ఉపేందర్, కక్కిరేణి రవీందర్, ఎండి జానీ, సైదాచారి, పూరి శేఖర్ బాబు, రమేష్, లింగస్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక సమావేశం



**రామన్నపేట:** మండల పరిషత్ కార్యాలయమునందు తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన కార్యక్రమమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయమై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబం ధించి అవసరమగు సామాగ్రి, ఇతరములు అనగా ఇసుక, ఇటుక, రాయి, కంకర, సిమెంట్, ఐరన్ తదితర రవాణా మొదలగు వాటికి సంబంధించి, సంబంధిత యజమానులతో మరియు తాపీ మేస్త్రీలతో చర్చించి సరసమైన ధరను మండల స్థాయిలో మండల కమిటీచే నిర్ణయించనైనది. ఈ సమావేశంలో మండల ఎంపీడిఓ యాకూబ్ నాయక్ అధ్యక్షతన, మండల తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి, ఎస్సై మల్లయ్య, పంచాయత్ రాజ్ ఏఈ గాలయ్య, హౌసింగ్ ఏఏఈ సురేష్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిమెంటు, కంకర, ఇటుక, స్టీలు, సిమెంట్ సప్లైదారులు, తాపీ మేస్త్రీలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం విషయమై క్షుణ్ణముగా సమీక్ష నిర్వహించి ధరను నిర్ణయించనైనది. ఈ సమావేశం యందు ఇందిరమ్మ ఇండ్లను 400 నుండి 600 స్క్వేర్ ఫీట్లలో ఇంటి నిర్మాణమునకు గాను పేదలకు సరసమైన ధరలను నిర్ణయించినందున అందరూ ఆమోదించినారు.

# సైదాబాద్ - 2 డివై ఐఓఎస్ గా పి వెంకట్ రెడ్డి



**మలక్ పేట్ :**సైదాబాద్ - 2 డివై ఐఓఎస్ గా పి వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ సైదాబాద్ మండలశాఖ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పి ఆర్ టి యు టి ఎస్ హైదరాబాద్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో వెంకట్ రెడ్డి కి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సైదాబాద్ మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జి ఆంజనేశ్వరరావు ,పి. వెంకట్ రెడ్డి , జిల్లా బాధ్యులు ప్రశాంత్ రెడ్డి, మందాడి వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ , సాంబశివరావు ,సతీష్ , దామోదర్ రెడ్డి , శ్రీవాణి, శ్రీదేవి, సుచరిత , సురక్షిత, లతా రాణి, తిరుపతి రావ్, భగవాన్ దాస్, దేవకుమర్ తదితరులు పాల్గొన్నారు.

# రామచందర్ రావు నేతృత్వంలో బిజెపికి అధికారం ఖాయం..

**బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్**



**నెల్లికుదురు:** రాబోయే స్థానిక,శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ నూతన అధ్యక్షులు రామచందర్ రావు నేతృత్వంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను ఆయన నివాసంలో బుధవారం మదన్ లాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి జాతీయవాదం కోసం బలంగా పోరాటం చేసిన నిఖార్సైన వ్యక్తి రామచంద్రరావు రాష్ట్రానికి అధ్యక్షులుగా నియామకమవడం శుభ సూచక మన్నారు.

# మలబార్ గోల్డ్ కు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి

**స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు**



**రామన్నపేట:** తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుం డడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి, చోల్లేటి చంద్రశేఖర్ చారి, మారోజు రాఘవాచారి, శుభకోటి శశికృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- ఉపాధ్యాయులకు సన్మానం.**



**ఆమనగల్లు:** పట్టణం లోని శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా... విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు.. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తమకు చదువు చెప్పిన గురువులను కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గురువులచే కేక్ కట్ చేయించారు..ఉపాధ్యాయులను పూలమాలశాలలతో సన్మానించారు.ఆట,పాటలతో ఆనందాల ను పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శోభారాణి, హేమలత,నారాయణ గౌడ్ , లలిత ,శిలా, కరుణ , రాజేశ్వరి, శోభారాణి ,బుచ్చమ్మ, ఎలిజబెత్ , శ్యామలాదేవి, కుమార్ పూర్వపు విద్యార్థులు స్వాతి, పల్లవి తదితరులు పాల్గొన్నారు

# 2026 జనవరి 28 నుంచి సమ్మక్క సారలమ్మ జాతర

**మేడారం మహా జాతర తేదీల ప్రకటన**




**హైదరాబాద్ :** సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగుతుందని మేడారం పూజారులు తెలిపారు. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు వస్తారు. 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగుస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో జరిగే మహా జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహిస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పుడు మహాజాతర తేదీలను ప్రకటించడంతో... పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రూ.110 కోట్లతో మేడారం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

# డాక్టరు సమాజానికి తమ వంతు సేవలు అందించాలి డాక్టర్ సునీల్ కుమార్



**సూర్యాపేట:** జాతీయ వైద్యుల దినోత్స వంను పురస్కరించుకొని ప్రముఖ జ్యోతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడారు.పేద ప్రజలకు ఉచిత సేవ అందిస్తున్న వైద్యులకు డాక్టర్స్ డే సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.సూర్యాపేట జిల్లా ప్రజల కు, డాక్టర్ల కు ఆయన డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్క డాక్టరు పేద ప్రజలకు సమాజానికి తమ వంతు సేవలను అందించాలని డా. సునీల్ కుమార్ కోరారు.అలాగే మాన వతా దృక్పథంతో సూర్యాపేట ప్రజలందరికీ తమ వంతు సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా వేముల సత్తయ్య పుట్టినరోజు వేడుకలు



**నార్కట్ పల్లి:** మనం స్వచ్ఛంధ సంస్థలో వేముల సత్తయ్య పుట్టినరోజు వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సంస్థ లో మెదటిసారి అన్నదానం చెపియడం చాలా సంతోషంగా అనిపిస్తుంది భగవంతుడి రూపం ఆశీస్సులు ఏమైనా ఉన్నాయి అంటే అవి ఎదుటి వారి ఆకలీ తీర్చటం లోనే ఉన్నది అని వేముల సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చులు,బాణాల భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల నర్సింహా, ప్రజ్ఞపురం సత్యనారాయణ, %ంN% సమ్మద్ భాయ్, ఆమనమంటి వెంకన్న,పుల్లంల మహేష్,జిల్లా చిన్న, గుంటూరి ఈశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారుద

## చదువు, విజ్ఞానం తో నే మంచి గుర్తింపు:

**డా,, పెండెం కృష్ణ కుమార్**



**ఎల్బీనగర్ :** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటులు, రచయిత, సమాజ సేవకులు, పర్యావరణవేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ అనంతారం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసి అవసరమైన జాతీయ నాయకుల చిత్రపటాలు సరస్వతి దేవి, ఫ్రీడమ్ ఫైటర్స్, సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, సావిత్రిబాయి పూలే, అంబెడ్కర్, నెహ్రు, సమరయోధులు ప్రొఫెసర్ జయశంకర్ వంటి చిత్రపటాలు ఆట వస్తువులు స్కిప్పింగ్ రోప్స్, క్రికెట్ బ్యాట్, చెస్ బోర్డ్ వాటర్ క్యాన్, మెడికల్ కిట్, వరల్డ్ మ్యాప్ ఇండియా మ్యాప్ తెలంగాణ మ్యాప్ లు అందరికి 15 కేజీల బరువు మోయగల రీయుజబుల్ వాషబుల్ క్లాత్ సంచులు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు వారి మానసికోల్లాసానికి విజ్ఞానం వికసించడానికి చదువు, విజ్ఞానముతో పాటు క్రీడలు శారీరక దృఢత్వంనకు, ఆరోగ్యముగా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు విదిగా విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడటం అలవర్చుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ రవీందర్ బాబు , రాజేశ్వరి, లక్ష్మయ్య, ఉపేందర్,ఏ ఏ పీ సి చైర్మన్ అలీమా బేగం మల్సూర్, విజయలక్ష్మి, పి.డి ప్రమీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణి



**ఆమనగల్లు:** పట్టణంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ద్వారా మైనారిటీల కు ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా వివిధ మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ మహిళలకు మంజూరయిన కుట్టు మిషన్‌ల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసి మాజీ ఎంపిపి అనితవిజయ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ ఖాద్రి.ఎన్ఎస్‌యుఐ ఫరీద్,మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి.నాయకులు సలీం కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవాప్త సారత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం: సి ఐ టి యు




**ఎల్బీనగర్ :** పెట్టు బడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి అని సిఐటియు రంగారెడ్డి జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి మల్లెపాక వీరయ్య అన్నారు. బుధవారం కొత్తపేట చౌరస్తా దగ్గర ఆటో డ్రైవర్లతో జులై 9న దేశవాప్త సారత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రం ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లెపాక వీరయ్య , రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడారి రాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలని అని అన్నారు .పెట్టుబడుదారులు ప్రయోజనాలు కోసమే కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకే తీసుకొచ్చిన నాలుగు లేబర్ ఈ కోడ్ ట్రేడ్ యూనియన్లను ఉద్యోగాల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తున్నది లేబర్ కోడ్ ల రద్దు చేయాలని అన్నారు .సిఐటియు నాయకులు కే రాములు ,రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తిరుపతయ్య, రాము, విష్ణు, శ్రీను పాల్గొన్నారు.

# హిందీ జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి నెలవారీ బులెటిన్ విడుదల





**హైదరాబాద్ :** హిందీ జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి నెలవారీ బులెటిన్‌ను బుధవారం నారాయణ గూడలోని కేశవ్ మెమోరియల్‌లో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ అగర్వాల్, ప్రేమ చంద మునోత్, అధ్యక్షుడు జి నరహరి, ఉపాధ్యక్షుడు భరత్ భట్, మంత్రి కృష్ణ కుమార్ గుప్తా, సహ మంత్రి అనిల్ కౌశిక్, జస్మత్ పటేల్, కమలేష్‌మహరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సలహా దారుడు మహేష్ అగర్వాల్ రామచంద్రరావు ను శాలువాతో సత్కరించారు..

# వర్షాకాలం అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ కె నరసింహ**




**సూర్యాపేట:** వర్షాకాలం సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా గమ్యం చేరుకోవాలని అన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు విద్యుత్ తీగలు, స్థంబాల నుండి దూరంగా ఉండాలి అన్నారు. నేటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కాలువలు నదులలోకి చాపలు పట్టడానికి వెళ్ళకూడదు. విద్యార్థులను రవాణా చేసే వాహనాలను డ్రైవర్స్ జాగ్రత్తగా నడపాలి అని సూచించారు. రోడ్లపై అదికవేగంతో వాహనాలు నడపవద్దు అని కోరారు. అత్యవసర సమయంలో పోలీసు సేవలు పొందడానికి డయల్ 100 కు లేదా సూర్యాపేట జిల్లా పోలీస్ పోలీస్ కంట్రోల్ 8712686026 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలి, వర్షాల సమయంలో పరిస్తితులను అంచనా వేస్తూ అవగాహన కల్పించాలి, 24 గంటలకు అందుబాటులో ఉండాలి అని ఆదేశించారు.

# కొత్త పార్క్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే కాలేరు



**హైదరాబాద్ :** ఆహ్లాదకరమైన వాతావరణం తో కూడిన కొత్త పార్క్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు అనంత రామ్ నగర్ కాలనీ వాసులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు హార్టికల్చర్ సిబ్బంది శ్రీధర్,లక్ష్మణ్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహిపాల్ గౌడ్, శ్రీమతి నలిని,ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ప్రధాన సలహాదారుడు గోపాల్ గౌడ్, కార్య నిర్వాహక కార్యదర్శులు మరియు బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాల సాధనకై జూలై 4న ఛలో సెక్రటేరియట్



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభు త్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిర్యద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4వ తేదిన జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందని తెలిపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ , రాష్ట్ర కార్యదర్శి, అనగంటి వెంకటేష్ అన్నారు. బుధ వారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు హాజరై చలో సెక్రటరియేట్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జావీద్,కృష్ణా నాయక్,నాయకులు రాజు,భరత్, రాజేష్, నరేందర్, ప్రవీణ్, మల్లేష్,శ్రీనివాస్,రమేష్‌పాల్గొన్నారు

# ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్**



**నిజామాబాద్:** బోధన్ డివిజన్ లో నిబంధన లకు విరుద్ధంగా బస్సులను నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బోధన్ ఆర్టీవో ఆఫీస్ లో ఎం వి ఐ D. శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అనుభవం లేని డ్రైవర్‌లు,ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లేకుండా, ఎమర్జెన్సీ డోర్ లు లేకుండా బస్సులను నడుపుతున్నారని, ఇలాంటి బస్సులను గుర్తించి వాటిని సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్న,పరిమితి కి మించి విద్యార్థులను బస్సులలో తరలిస్తూ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడుపుతున్న యాజమాన్యలపై చర్యలు తీసుకుంటామని ఎం వి ఐ. తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘం నేతలు నరేష్, గంగాధర్, సాయి కుమార్, రోహిత్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**BRSV విభాగం నాయకులు**




**నిజామాబాద్:** నగరంలోని ప్రైవేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని BRSV ఆధ్వర్యం లో డిఈఓకి వినతి పత్రం అందజేశారు. BRSV విభాగం నాయకులు అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో అత్యధిక ఫీజులు, పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీ నుంచి లక్షల్లో ఫీజులు రాబడుతున్న విద్యాశాఖ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరామని తెలిపారు. నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి ధర్పల్లి సిరికొండ, ఇందల్వాయి మోపాల్ మండలాల్లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్కూల్లోనే పుస్తకాలు పంపిణీ చేసినట్లు సమాచారం వీటిపై వెంటనే చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమన్, బన్నీ, రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై విద్యార్థులకు హెల్త్ కార్డులు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్::** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# నివాసాలు తొలగించకుండా అధికారులతో మాట్లాడుతా: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :** బైరామల్ గూడ చెరువు ప్రక్కన నివాసం ఉంటున్న వారి నివాసాలు తొలగించకుండా అధికారులతో మాట్లాడుతా అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ బైరామల్ గూడ చెరువు ప్రక్కన దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలుగా మేము అక్కడ నివాసం ఉంటున్నాం అని దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి తెలిపారు. మా యొక్క నివాసాలు తీసివేయలని అధికారులు తెలిసిన నేపథ్యంలో మేము మీ దగ్గరకు రావడం అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ నివాసాల ముందు ఇంతకుముందే బాక్స్ డ్రైన్స్ కట్టడం జరిగింది అని,ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికోవొద్దు అని,నిర్భయంగా ఉండండి అని హామీ ఇచ్చారు.ఏ ఒక్క నివాసాలు తొలగించకుండా అధికారులతో మాట్లాడి ఎవరికి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత తనదని సుధీర్ రెడ్డి తెలిపారు.

# సీగాచి ప్రమాదంతోనైనా అధికారులు అలసత్వం వీడాలి

**సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్** నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో అనేక పరిశ్రమలు ఉన్నాయి, మొన్న జరిగిన సంఘటన రాష్ట్ర వాప్తంగా ఎక్కడ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడులో 19 కార్మికులు మృతి చెంద డం అత్యంత విషాదకరమని, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలంటే రాష్ట్ర ప్రభుత్వంలోని సీఎం,మంత్రులు అధికారుల్లో ఉన్న అలసత్వాన్ని పారద్రోలి చిత్తశుద్ధితో పని చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు.

# దొంగతనం కేసులో నేరస్తుడు అరెస్టు




**ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం విలేకరుల సమావేశంలో ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ అను మానాస్పద తిరుగుతూ వ్యక్తిని పట్టుకున్న పోలీసులు విచారణ జర పడంతో కమ్మర్పల్లి గుండ్ల హనుమా న్ల గుడిలో దొంగతనం చేసిన ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి నిందితుడి నుండి రికవరీ అమౌంట్ 200700 వెండి ఆవరణ రికవరీ చేసి ఆర్మూర్ కోట్లు తెలిపారు. కేసును సేవించిన పోలీస్ సిబ్బంది ఐడి పార్టీ కానిస్టేబుల్ షకత్ అలీ నవీన్ చంద్ర వినయ్ భీంగల్ సిఐ ఫోన్ నెంబర్ సత్యనారాయణ అభినందించారు.

# నేడు మహేశ్వరంలో సీఎం పర్యటన



**, మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కెసి తండా గ్రామపంచాయ తీలోని మలబార్ గోల్డ్ , డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నూతనంగా నిర్మానించిన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారం భించడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు గురువారం హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు ను మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్దేప భాస్కర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

**డీ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు సాయికుమార్, సూర్య ప్రకాష్**



**మహబూబాబాద్:** ఎస్ వి.స్కూల్ పేరు తో శ్రీ చైతన్య పాఠశాల నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డీ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు సాయికుమార్,సూర్య ప్రకాష్ డిమాండ్ చేసారు.శ్రీ చైతన్య పాఠశాల అని తల్లితండ్రులని మోసం చేస్తూ లక్షల రూపాయ లు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.పాఠ్యపుస్తకాలు పేరుతో 10 నుండి 14 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు . స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి షోకాస్ నోటీసు జారీ చేస్తామని హామీ ఆ తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి నాలుగు రోజుల రిమాండ్



**జనగాం:** దేవరుప్పుల మండల కేంద్రంలోడ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మాలిపురం గ్రామం తిరుమల గిరి మండలం కు చెందిన గంట వెంకట రెడ్డి, గంట సతీష్ రెడ్డి అనే ఇద్దరు 29.06.2025 డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బడగా వారి ఇద్దరినీ జనగామ కోర్టు నందు హాజరు పరచగా వారి ఇరువురికినాలుగు రోజుల జైల్ శిక్ష విదించారు

# రుద్రారం మహాగణపతి దేవాలయం హుండీ లెక్కింపు



**సంగారెడ్డి:** పటాన్ చెరు మండలం రుద్రారంలోని గణేష్ గడ్డ శ్రీ మహా గణపతి దేవాలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు.105 రోజుల్లో భక్తుల నుంచి కానుకగా జనరల్ హుండీ ఆదాయం 28,17,149 అన్నదానం హుండీ 1,20 ,594 మొత్తం ఆదాయం రూ 29,37,743 హుండీ ఆదాయం వచ్చినట్లు గణేష్ దేవ స్థానం ఈవో లావణ్య వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ పెద్ద ఎత్తున విరాళాలు అందించిన భక్తులకు ఈవో లావణ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవాలయ ఈవో లావణ్య, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు తో పాటు అర్చక బృందం సంతోష్ జోషి,చంద్ర శేఖర్ స్వామి జగదీష్ అయ్యప్ప సతీష్ అజయ్ శర్మ మరియు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కౌంటీ క్రికెట్‌లో అదరగొడుతున్న ఇషాన్ కిషన్, తిలక్ వర్మ

భారత క్రికెటర్లు ఇషాన్ కిషన్, తిలక్ వర్మ ఇంగ్లీష్ కౌంటీ క్రికెట్‌లో అదరకొడుతున్నారు. ఇషాన్ నాటింగ్‌హామ్‌షైర్ తరఫున, తిలక్ హాంప్‌షైర్ తరఫున ఆడుతున్నారు. తిలక్ మూడు ఇన్నింగ్స్‌లో కలిపి 176 పరుగులు చేశాడు. ఇందులో సెంచరీ కూడా ఉన్నది. ఇషాన్ రెండు ఇన్నింగ్స్‌లో 164 పరుగులు చేశాడు. అయితే, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిలక్ భారత జట్టు తరఫున ఆడుతున్నాడు. అయితే, 2022లో జట్టు నుంచి ఉద్వాసనకు గురైన ఇషాన్ కిషన్ తిరిగి జాతీయ జట్టులో చేరుకోలేకపోయాడు. కౌంటీల్లో రాణిస్తున్న నేపథ్యంలో టెస్టుల్లోకి మళ్లీ అరంగేట్రం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలోనే ఉన్నది. జట్టులో ఎవరైనా ఆటగాళ్లు గాయపడితే వారి స్థానం దక్కే అవకాశాలున్నాయి.అద్భుతంగా తిలక్ బ్యాటింగ్..తిలక్ హాంప్‌షైర్ తరఫున ఎసెక్స్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 11 ఫోర్లు, మూడు సిక్సర్ల సహాయంతో 241 బంతుల్లో 100 పరుగులు చేశాడు. హాంప్‌షైర్-ఎసెక్స్ మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆ తర్వాత హాంప్‌షైర్ - వొర్సెస్టర్‌షైర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తిలక్ 171 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 56 పరుగులు చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 679 పరుగులు చేసిన తర్వాత వొర్సెస్టర్‌షైర్ డిక్లేర్ చేసింది. అదే సమయంలో తిలక్ అర్ధ సెంచరీ చేసినప్పటికీ, హాంప్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 221 పరుగులకు




కుప్పకూలింది. ఆ ప్రస్తుతం ఆ జట్టు ఫాలో ఆన్ ఆడుతున్నది. ఫాలో-ఆన్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి, హాంప్‌షైర్ మూడు వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. తిలక్ 20 పరుగులతో, కెప్టెన్ బెన్ బ్రౌన్ మూడు పరుగులతో క్రీజులో ఉన్నారు.ఇషాన్ కిషన్ మ్యాజిక్..ఇషాన్ కిషన్ నాటింగ్‌హైర్ తరఫున యార్క్‌షైర్‌తో తన తొలి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నాటింగ్‌హ్యామ్‌షైర్ మొదటి ఇన్నింగ్స్‌లో 487 పరుగులు చేసింది. కిషన్ 98 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ బ్యాటింగ్‌కు రాలేదు. ఆ తర్వాత, నాటింగ్‌హామ్‌షైర్ జట్టు సోమర్‌సెట్‌తో మ్యాచ్ ఆడుతున్నది. సోమర్‌సెట్ మొదట బ్యాటింగ్ చేసి 379 పరుగులు చేసింది. బదులుగా నాటింగ్‌హామ్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 509 పరుగులు చేసింది. కిషన్ 128 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 77 పరుగులు చేశాడు. ప్రస్తుతం, సోమర్‌సెట్ రెండో ఇన్నింగ్స్ కొనసాగుతున్నది.

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్.

ఈ ఏడాది ఆరంభంలో ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. మధ్యతరగతి తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఈ శ్లాబంలోని పలు వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంట పాత్రలు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషీన్లు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్స్‌లు, సైకిళ్లు, రూ.1,000 కంటే ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ దుస్తులు, రూ.500 నుంచి రూ.1,000 మధ్య గల చెప్పులు, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్‌లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గింపు జాబితాలో ఉన్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం అమలైతే ప్రతిపాదిత జాబితాలోని వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. ఈ కారణంగా



పేద, మధ్య తరగతి కుటుంబాలపై కొంత భారం తగ్గనుంది.ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవలే పరోక్షంగా సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. రాబోయే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల చివర్లో జీఎస్టీ సమావేశం జరగొచ్చని సదరు వర్గాలు సూచిస్తున్నాయి.

## అతను నన్ను నాశనం చేయలేడు.


కలకత్తా హైకోర్టుతనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై క్రికెటర్ మహ్మద్ షమీ మొదటి భార్య హసిన్ జహాన్ హర్షం వ్యక్తంచేశారు. మన దేశంలో న్యాయం, ధర్మం ఇంకా బతికే ఉన్నాయని, అందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు. ఎవరి బాధ్యతలు వాళ్ల నిర్వహించాలనే విషయాన్ని కోర్టు తీర్పు స్పష్టంచేసిందని చెప్పారు.మనం ఎవరితోనైనా సంబంధం పెట్టుకునేటప్పుడు అతను మంచివాడు కాదని, మోసగాడని, నీ భవిష్యత్తుతో ఆడుకుంటాడని అతడు ముఖంపై రాసి ఉండదని, అందుకే చాలామందిలాగే తాను కూడా బాధితురాలిని అయ్యానని హసిన్ జహాన్ అన్నారు. పెళ్లికి ముందు తాను మోడల్‌గా చేసేదాన్నని, కానీ పెళ్లి తర్వాత షమీ బలవంతంగా తనను తన వృత్తి నుంచి మాన్పించాడని ఆమె చెప్పారు. తనను వంటింటికే పరిమితం చేశాడని తెలిపారు.తాను షమీని ఎంతగానో ప్రేమించానని, ఈ విషయాన్ని తాను సంతోషంగా ఒప్పుకుంటానని హసిన్ జహాన్ చెప్పారు. కానీ అతను తనను,




తన కుమార్తెను వదిలేశాడని, ఇప్పుడు నాకు నేను సొంతంగా సంపాదించుకునే పరిస్థితి లేదని, అందుకే తాము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. మహమ్మద్ షమీ తనను నాశనం చేయలేదని, ఎందుకంటే తాను న్యాయ మార్గంలో ఉంటే అతను అన్యాయ మార్గంలో ఉన్నాడని అన్నారు.కాగా షమీపై హిసిన్ కలకత్తా హైకోర్టులో మెయింటెనెన్స్ కేసు వేశారు. దాంతో కలకత్తా హైకోర్టు.. హిసిన్‌కు, ఆమె కుమార్తెకు మెయింటెనెన్స్ కోసం నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని షమీని ఆదేశిస్తూ ఇవాళ తీర్పు చెప్పింది.

## పాత పన్ను విధానం ఎంచుకున్న వారికి గుడ్ న్యూస్
## ఈ మినహాయింపులు మర్చిపోకండి

ఐటీఆర్ ఫైలింగ్ విషయంలో పాత పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి కీలక అలర్ట్. ఎందుకంటే దీని విషయంలో మీ ఆదాయాన్ని తగ్గించుకునేందుకు అనేక మినహాయింపులు అందుబాటులో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఉపయోగించుకోవడం ద్వారా మీ పన్ను మొత్తాన్ని తగ్గించుకోవచ్చని అంటున్నారు. అయితే వీటిలో ఎలాంటి అంశాలు ఉన్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ముఖ్యమైన నిబంధనఒక ఆర్థిక సంవత్సరంలో చేసిన పెట్టుబడులు లేదా ఖర్చులకే మినహాయింపు లభిస్తుంది. అయితే ఒకసారి మీరు మినహాయింపును మర్చిపోతే మాత్రం తర్వాత ఏళ్లలో దానిని క్లెయిమ్ చేసుకోలేరు. ఇటీవల ఐటీఆర్ దాఖలు గడువును జూలై 31 నుంచి సెప్టెంబర్ 15, 2025 వరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ( పొడిగించింది.%60 సంవత్సరాల లోపు వ్యక్తుల తమ జీవిత భాగస్వామిపై ఆధారపడిన పిల్లల కోసం చెల్లించిన ఆరోగ్య బీమా ప్రీమియంపై రూ.25,000 వరకు మినహాయింపును పొందవచ్చు. తల్లిదండ్రుల వయస్సు 60 కన్నా తక్కువ అయితే అదనంగా రూ.25,000 మినహాయింపు ఉంటుంది. వారు 60 కన్నా ఎక్కువ అయితే రూ.50,000 వరకు మినహాయింపు లభిస్తుంది. ప్రివెంటివ్ హెల్త్ చెక్-అప్ మొత్తం ప్రీమియం మినహాయింపులో భాగంగా రూ.5,000 వరకు క్లెయిమ్ చేసుకోవచ్చు. బీమా లేకుండా ఉన్న సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల మెడికల్ ఖర్చుల విషయంలో రూ.50,000 వరకు మినహాయింపు ఉంటుంది.ఉద్యోగి భవిష్యనిధి బ్యాషన్లపై రూ.1.5 లక్షల వరకు మినహాంయింపు పొందవచ్చు. 2021-22 నుంచి రూ.2.5 లక్షల కంటే ఎక్కువ కంట్రిబ్యూషన్లపై వచ్చిన వడ్డీ పన్ను ఉంటుంది. సంస్థ ఇచ్చే , సూపరాన్యుయేషన్ ఫండ్ కలిపి రూ.7.5 లక్షల కంటే ఎక్కువ అయితే ఆ అదనపు వడ్డీ కూడా పన్నుకి లోబడి ఉండాలి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌సెక్షన్ దీనిలో రూ.1.5 లక్షల వరకు




మినహాయింపు పొందవచ్చు. వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం టాక్స్ ఫ్రీ. 15 ఏళ్ల లాక్ ఇన్ పీరియడ్ వరకు ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ సెక్షన్ 83 సంవత్సరాల లాక్-ఇన్ గల ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ (లో పెటు బడులపై రూ.1.5 లక్షల వరకు మినహాయింపు పొందవచ్చు. మీరు ఏ సంవత్సరంలో పెట్టుబడి చేస్తే ఆ సంవత్సరానికే మినహాయింపు లభిస్తుంది. ఆదాయంపై వడ్డీ మినహాయింపులు సెక్షన్ 80 60 సంవత్సరాల లోపు వ్యక్తులు సేవింగ్స్ అకౌంట్లపై వచ్చిన వడ్డీపై రూ.10,000 వరకు మినహాయింపు (80%ూూ%) ఉంటుంది. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ అకౌంట్లు, , పోస్ట్ ఆఫీస్ డిపాజిట్లపై వడ్డీపై రూ.50,000 వరకు మినహాయింపు (80 లభిస్తుంది. ఒకే సంవత్సరం లోపు మీరు 80%ూూ% లేదా 80లో ఒక దానిని మాత్రమే క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ మినహాయింపులు నివాసితులకు మాత్రమే వర్తిస్తాయి. కానీ లకు వర్తించవు.హెూం లోన్‌పై మినహాయింపులువడ్డీ చెల్లింపుపై: సెక్షన్ 24క్రింద రూ.2 లక్షల వరకు మినహాయింపుప్రిన్సిపల్ చెల్లింపుపై: సెక్షన్ 80%జ% క్రిందరూ.1.5 లక్షల వరకు మినహాయింపుఈ మినహాయింపులు పొందాలంటే మీ పేరుతో ఆస్తి ఉండాలి. రుణాన్ని హౌస్ కొనుగోలుకే వినియోగిం చాలిమినహాయింపులు ఎవరు క్లెయిమ్ చేసుకోవచ్చుమీరు మీ సొంత ఆదాయం ద్వారా చేసిన పెట్టుబడులపై మాత్రమే మినహాయింపులు పొందవచ్చుభార్య, పిల్లల పేరుపై పెట్టుబడి చేస్తే, మీరు మినపయింపు క్లెయిమ్ పొందలేరుఉమ్మడి హెూం లోన్ లేదా పాలసీ తీసుకుంటే, ఇద్దరూ తమ వాటా మేరకు మినహాయింపు పొందవచ్చుమినహాయింపులను క్లెయిమ్ చేసుకోవడానికి సూచనలుఅన్ని రసీదులు, బిల్లులు జాగ్రత్తగా భద్రపరచుకోండి. రిటర్న్ దాఖలులో అవసరమవుతుంది.ఫారమ్ లో సరిగ్గా వివంాలు నమోదు చేయండఎందుకంటే ఒకసారి మర్చిపోయిన మినహాయింపును తరువాతి సంవత్సరంలో క్లెయిమ్ చేయడం కుదరదు.

## టీమిండియా బస చేస్తున్న హెూటల్ వద్ద అనుమానాస్పద ప్యాకెట్

బర్మింగ్‌హామ్: టీమిండియా క్రికెటర్లుబస చేస్తున్న హెూటల్ సమీపంలో అనుమానాస్పద ప్యాకెట్ దొరకడంతో అక్కడ పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. ఆ సమయంలో క్రికెటర్లు ఎవరూ హెూటల్ గదుల నుంచి బయటకు వెళ్లరాదు అని ఆదేశాలు ఇచ్చారు. దీంతో ప్లేయర్లు హెూటల్‌కే పరిమితం అయ్యారు. బర్మింగ్‌హామ్‌లోని సెంటనరీ స్క్వేర్ వద్ద అనుమానాస్పద ప్యాకెట్‌ను గుర్తించారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు సమీప బిల్డింగ్‌ల్లో ఉన్న నివాసితులను చెక్ చేశారు. టీమిండియా క్రికెటర్లు బస చేస్తున్న హెూటల్‌ను కూడా సీజ్ చేశారు. బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు ఇచ్చిన సోషల్ మీడియా పోస్టు ఆధారంగా క్రికెటర్లకు హెచ్చరిక జారీ చేసినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

ఇవాల్టి నుంచి ఇంగ్లండ్‌తో రెండో టెస్టు ప్రారంభంకానున్నది. ఈ నేపథ్యంలో క్రికెటర్లు మంగళవారం ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. ఎడ్జ్‌బస్టన్‌లో గిల్‌తో పాటు కొందరు ఆటగాళ్లు ట్రైనింగ్‌లో పాల్గొన్నారు. మరో పది మంది సభ్యులు మాత్రం దూరంగా ఉన్నారు.




సెంటనరీ స్క్వేర్ వద్ద కార్డెన్ సెర్చ్ జరుగుతోందని, అనుమానాస్పద ప్యాకేజీపై దర్యాప్తు చేపట్టినట్లు బర్మింగ్‌హామ్ పోలీసులు ఓ పోస్టు చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు తమకు అలర్ట్ ఇచ్చారని, దాంతో అక్కడ ఉన్న బిల్డింగ్‌లను ఖాళీ చేయించినట్లు ఓ మెసేజ్‌లో తెలిపారు. గంట పాటు జరిగిన కార్డన్ సెర్చ్ తర్వాత సీజ్ ఎత్తివేశారు.

## యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ.

ఇంగ్లండ్, టీమిండియా మధ్య రెండో టెస్ట్ ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ప్రారంభమైంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో టీమిండియా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపు వారం రోజుల విరామం తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్ట్ మొదలైంది. టాస్ గెలిచిన ఇంగ్లీష్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో చోటు దక్కింది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి మరీ వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురు తిరిగింది. తొలి మ్యాచ్ సెంచరీ హీరో కేఎల్ రాహుల్ (2) 9 ఓవర్లోనే అవుటయ్యాడు. క్రిస్ వోక్స్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే మరో ఎండ్‌లో ఓపెనర్ యశస్వి




జైస్వాల్ సమయోచితంగా రాణించాడు. 69 బంతుల్లో 11 ఫోర్లతో 62 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. రాహుల్ అవుట్ అయిన తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కరుణ్ నాయర్ (50 బంతుల్లో 31) ఫర్వాలేదనిపించాడు. జైస్వాల్, కరుణ్ నాయర్ రెండో వికెట్‌కు 80 పరుగులు జోడించారు.లంచ్ బ్రేక్‌కు ముందు కరుణ్ నాయర్ అవుటయ్యాడు. బ్రైడన్ కార్స్ వేసిన 23.3వ బంతికి హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో టీమిండియా రెండో వికెట్ కోల్పోయింది. సెకెండ్ డౌన్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1 నాటౌట్) బ్యాటింగ్‌కు దిగాడు. తొలి రోజు ఆటలో 25 ఓవర్లు పూర్తైన తర్వాత భోజన విరామ సమయానికి టీమిండియా 98/2తో నిలిచింది. క్రీజులో జైస్వాల్ (62 నాటౌట్), గిల్ (1 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

## మళ్లీ వచ్చిన అమెజాన్ ప్రైమ్ డే సేల్

షాపింగ్ ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే అమెజాన్ నుంచి మరో సేల్ వచ్చేసింది. ఈసారి ప్రైమ్ డే సేల్ జులై 12 నుంచి జులై 14 వరకు కొనసాగనుంది. ఇది ప్రధానంగా ప్రైమ్ సభ్యుల కోసం జులై 12 అర్ధరాత్రి 12:00 గంటల నుంచి జులై 14 రాత్రి 11:59 గంటల వరకు జరుగుతుంది. ఈ సేల్?లో ప్రధానంగా స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, టీవీలు, గృహెూపకరణాల సహా పలు వస్తువులపై భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు లేదా ల ద్వారా చెల్లించే వారికి 10 శాతం అదనపు డిస్కౌంట్ లభిస్తుంది.స్మార్ట్‌ఫోన్లు, యాక్సెసరీలపై ఆఫర్లు ప్రైమ్ డే సేల్‌లో ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల నుంచి కొత్త లాంచ్‌లు అందుబాటులో ఉంటాయి. వీటిలో సిరీస్, %ఝఝ ౯శీతీఎ ౫ఱవ 5+, ఊూ% 13 వంటి ఇతర ఫోన్లు ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్లు, యాక్సెసరీలపై 40 శాతం వరకు డిస్కౌంట్, 24 నెలల వరకు నో కాస్ట్ ఆఫర్లు ఉన్నాయి. దీంతోపాటు రూ. 60,000 వరకు ఎక్స్ఛేంజ్ ఆఫర్ల డీల్స్ కూడా అందుబాటులో ఉన్నాయిల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ఈ సేల్‌లో ఎలక్ట్రానిక్స్ యాక్సెసరీలు, హెడ్‌ఫోన్‌లపై 80 శాతం వరకు, వేరబుల్స్, కెమెరాలపై 50 శాతం వరకు, ల్యాప్‌టాప్‌లపై 40 శాతం వరకు, ట్యాబ్?లపై 60 శాతం వరకు డిస్కౌంట్లు లభించనున్నాయిస్మార్ట్ టీవీలపై డీల్స్‌టెలివిజన్లపై 65 శాతం వరకు




డిస్కౌంట్, 10 శాతం తక్షణ బ్యాంక్ డిస్కౌంట్, అదనపు కూపన్ ఆఫర్లు, 24 నెలల వరకు నో-కాస్ట్ %జువీ×%, 3 సంవత్సరాల వరకు ఎక్స్‌టెండెడ్ వారంటీలు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. పాత టీవీని ఎక్స్ఛేంజ్ చేస్తే రూ. 7,000 వరకు డిస్కౌంట్ పొందవచ్చు.గృహెూపకరణాలపై ఆఫర్లువంటి ప్రముఖ బ్రాండ్ల నుంచి గృహెూపకరణాలపై 65 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తుంది. రూ. 17,000 వరకు ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లు, రూ. 5,000 వరకు అదనపు కూపన్ డిస్కౌంట్లతో ఎనర్జీ ఎఫిషియంట్ రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహెూపకరణాలను కొనుగోలు చేయవచ్చు.అమెజాన్ ప్రైమ్ సభ్యత్వంభారతదేశంలో అమెజాన్ ప్రైమ్ సభ్యత్వం కోసం మూడు ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి:వార్షిక ప్రైమ్ సభ్యత్వం (రూ. 1,499): షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలు (ప్రైమ్ వీడియో, అమెజాన్ మ్యూజిక్ వంటివి) అందుబాటులో ఉంటాయి.ప్రైమ్ లైట్ (రూ. 799): పూర్తి షాపింగ్ ప్రయోజనాలతో పాటు పరిమిత ప్రైమ్ వీడియో యాక్సెస్ షాపింగ్ ఎడిషన్ (రూ. 399): షాపింగ్, షిప్పింగ్ ప్రయోజనాలు మాత్రమే, డిజిటల్ లేదా ఎంటర్‌టైన్‌మెంట్ సేవలు ఉండవు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పెద్ది సినిమా లేటెస్ట్ అప్‌డేట్



ఎ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న 'పెద్ది' సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'ఉప్పెన' తో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా, ఈసారి రామ్ చరణ్ మాస్ ఎనర్జీని ఉపయోగించుకొని బడా హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే టీజర్ విడుదల కాగా, ఇది ఎలాంటి వైబ్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఇందులో రామ్ చరణ్ క్రికెట్ షాట్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేసిందనే చెప్పాలి. తాజా సమాచారం మేరకు ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. 2026 మార్చి రిలీజ్‌కు ప్లాన్ చేసినప్పటికీ, బుచ్చిబాబు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించడం లేదు. షూటింగ్ త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఈ నెలలో ఢిల్లీలో కీలక షెడ్యూల్ ప్లాన్ చేశారు. దాదాపు 12-14 రోజుల పాటు రామ్ చరణ్- జాన్వీ కపూర్ కాంబోలో కీలక సన్నివేశాలని చిత్రీకరించ నున్నారు. ఆ తర్వాత రెండు షెడ్యూల్‌లలో మిగతా షూటింగ్ పూర్తి చేయనున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ నాటికి సినిమా పూర్తయ్యే అవకాశం ఉంది. ఒక వేళ ఆలస్యం అయితే, నవంబర్ లోపు ఖచ్చితంగా ఫినిష్ చేసే లక్ష్యంగా యూనిట్ ముందుకెళ్తోంది. ఫిబ్రవరి నుంచి ప్రమోషన్ ప్రారంభించాలని మేకర్స్ ప్లాన్‌గా తెలుస్తుంది. మరోవైపు సినిమాకి సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టేందుకు గాను దర్శకుడికి చాలా సమయం ఉంటుంది. ఈ క్రమంలో పెద్ది సినిమా కచ్చితంగా బ్లాస్ బస్టర్ అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు చెబుతున్నారు. ఈ సినిమాలో ఒక భారీ ఐటెం సాంగ్ ప్లాన్ చేశారు. ఇప్పటికే ఏఆర్ రెహమాన్ ట్యూన్ కంపోజ్ చేసిన ఈ పాట పుష్ప 2 లోని 'కిస్సిక్' ని మించి ఉంటుందని అంటున్నారు. బుచ్చిబాబు తన మొదటి సినిమా 'ఉప్పెన'లో ఐటెం సాంగ్ ప్లాన్ చేయలేదు, కానీ ఈసారి మాత్రం సినిమాకు మాస్ అప్పీల్ ఇవ్వాలన్న లక్ష్యంతో ఓ ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్‌ను ఐటెం సాంగ్ కోసం తీసుకోవాలని ఫిక్సయ్యారట. ప్రస్తుతం ఆ హీరోయిన్ ఎవరన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది.

# అల్లు అర్జున్- ప్రశాంత్ నీల్ కాంబో



పుష్ప 2 ఆల్ ఇండియా బ్లాక్ బస్టర్ అయిన తరువాత, అల్లు అర్జున్ తదుపరి ప్రాజెక్టులు పట్ల అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో ఫాంటసీ మూవీ చేయాల్సి ఉండగా, అది జూనియర్ ఎన్టీఆర్ ఖాతాలోకి వెళ్లింది. ఇక సందీప్ రెడ్డి వంగాతో బన్నీ ఓ సినిమా చేయనున్నట్టు సమాచారం. కట్ చేస్తే తమ్ముడు ప్రమోషన్లలో భాగంగా దిల్ రాజు బన్నీతో "రావణం" అనే ప్యాన్-వరల్డ్ మూవీ గురించి చూచాయిగా చెప్పడంతో ఈ ప్రాజెక్టు పట్ల అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. అయితే, ఈ నిర్మాణానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది .ఎందుకంటే, దర్శకుడు ప్రశాంత్ నీల్.. జూనియర్ ఎన్టీఆర్ "డ్రాగన్" సినిమాని 2026 సమ్మర్ వరకు పూర్తి చేస్తాడు. ఆ తర్వాత ప్రభాస్‌తో 'సలార్ 2' తీస్తారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయ్యాకే 'రావణం' సెట్స్ మీదికి వెళ్తుంది' అని తాజాగా చెప్పుకొచ్చారు దిల్ రాజు. అంటే దాదాపు 2028లోనే ఈ మూవీ మొదలయ్యే అవకాశం ఉంటుంది. దీని నిర్మాణం ఒక సంవత్సరం పైగా పడుతుంది. దిల్ రాజు గతంలో కూడా ప్రశాంత్ నీల్ తో జతకట్టే విషయం గురించి మాట్లాడినప్పటికీ, హీరో గురించి స్పష్టత ఇవ్వలేదు. కాని చూస్తుంటే 2028లో బన్నీ- ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌ని సెట్స్ పైకి తీసుకెళ్లే అవకాశం ఉందిమైథాలజీ టచ్ తో ఈ సినిమా ఉంటుందని అంతర్గత సమాచారం ప్రకారం. చూడాలి మరి రానున్న రోజులలో ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఇంకెన్ని వార్తలు వస్తాయి అనేది. ఇక దిల్ రాజు నిర్మాతగా నితిన్ హీరోగా 'తమ్ముడు' సినిమా శుక్రవారం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే దిల్ రాజు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆయన రానున్న రోజులలో విజయ్ దేవరకొండతో ఓ చిత్రం చేయనున్నాడు. అలానే నితిన్‌తో ఓ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. ఓ వెబ్ సిరీస్ కూడా ప్లాన్ చేస్తున్నాడు. ఈ సారి పక్కా ప్లానింగ్‌తో వైవిధ్యమైన చిత్రాలనిప్రేక్షకులముందుకుతీసుకురానున్నాడు.

# వాటిని నమ్మకండి నాపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు



హిట్ సిరీస్ చిత్రాలతో పాటు ఇటీవల వచ్చిన వెబ్ సిరీస్ టచ్ మీ నాట్ వెబ్ సిరీస్‌లతో మంచి పేరు తెచ్చుకున్న నటి కోమలి ప్రసాద్ . తనకు వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. అయితే కోమలి హీరోయిన్‌గా మూడు నాలుగేండ్ల క్రితం 'శశివదనే' అనే సినిమా రూపొందింది. ఆ చిత్రం అనేక అవాంతరాలను దాటుకుని ఇప్పుడు థియేటర్లోకి విడుదలకు రెడీ అయింది. కాగా ఈ సమయంలోనే కొమలి సినిమాలకు గుడ్ బై చెప్పింది అని తన గిక్టర్ వీత్తా కంటిన్యూ చేస్తుందని, ఇకపై అక్కడే పర్మినెంట్ కాబోతుదంటూ వార్తలు వైరల్ అయ్యాయి. దీంతో సదరు నటి స్పందిస్తూ ఆ వార్తల్ని ఖండిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది..'అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. ఆ విధే నన్ను ఈ మార్గంలోకి తీసుకు వచ్చిందని నేను భావిస్తుంటాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్ట్‌లను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను. త్వరలో కొత్త ప్రకటనలతో మీ అందరినీ చాలా గర్వపడేలా చేస్తాను' అని కోమలి ప్రసాద్ అన్నారు.

# చరణ్ ను అవమానించలేదు

## గేమ్ ఛేంజర్ వివాదంపై శిరీష్ రెడ్డి వివరణ



గత రెండు రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తున్న వివాదం.. గేమ్ ఛేంజనిర్మాత దిల్ రాజు తమ్ముడు శిరీష్ రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలో రామ్ చరణ్ పై ఆరోపణలు చేశాడు. గేమ్ ఛేంజర్ సినిమా ఫ్లాప్ వలన తామెంతో నష్టపోయామని, హీరో రామ్ చరణ్ కానీ, డైరెక్టర్ కానీ ఒక్కరు కూడా కనీసం ఫోన్ చేసి అడిగినవాళ్లు లేరు. డబ్బు వెనక్కి ఇచ్చినవారు లేరు అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ వీడియోపై మెగా ఫ్యాన్స్ ఫైర్ అయ్యారు. తమ హీరోను ఇంతలా అవమానించడం పద్ధతి కాదని, సినిమా హిట్ అయితే డబ్బులు ఎక్కువ ఇస్తున్నారా.. ? ఫ్లాప్ అయితే హీరో ఎందుకు డబ్బులు తిరిగి ఇవ్వాలి అంటూ ప్రశ్నించారు. ఇక శిరీష్ వ్యాఖ్యలు ఎంత రచ్చ చేశాయి అంటే మెగా ఫ్యాన్స్ దిల్ రాజుకు గట్టిగా వార్నింగ్ కూడా ఇచ్చారు. ఎంత మంచి చేసినా.. చరణ్ పై నిందలు వేశారని, ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అస్సలు ఊరుకొనేది లేదని ప్రకటన కూడా రిలీజ్ చేశారు. ఇక మొత్తం డ్యామేజ్ అవ్వడంతో దిల్ రాజు రంగంలోకి దిగి.. శిరీష్ చేత ఒక ప్రకటన ఇప్పించాడు. 'నేను ఇంటర్వ్యూ లో మాట్లాడిన మాటలు... సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అపార్థాలకు దారి తీసి.. దాని వలన కొందరు మెగా అభిమానులు బాధపడినట్లు తెలిసింది.గేమ్ ఛేంజర్ సినిమా కోసం మాకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన పూర్తి సమయం, సహకారం అందించారు. మెగాస్టార్ చిరంజీవి గారి కుటుంబానికి మాకు ఎన్నో ఏళ్ళ నుండి సాన్నిహిత్యం ఉంది. మేము చిరంజీవి గారు, రామ్ చరణ్ గారు మరియు మెగా హీరోల ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మాట్లాడము.ఒకవేళ నా మాటలు ఎవరి మనోభావాలను అయినా ఇబ్బంది పెట్టే విధంగా ఉంటే... క్షమించండి' అంటూ రాసుకొచ్చాడు. ఇక్కడితో ఈ వివాదం సద్దుమణిగిద్దేమో అనుకున్నారు. కానీ, మెగా ఫ్యాన్స్ ఇప్పుడప్పుడే ఆగేలా కనిపించలేదు. దీంతో శిరీష్ ఈసారి వీడియో బైట్ ద్వారా క్షమాపణలు చెప్పుకొచ్చాడు.'తెలుగు సినీ ప్రేక్షకులకు, మెగా అభిమానులకు నమస్కారం. మా సంస్థకు, రామ్ చరణ్ గారికి, చిరంజీవి గారికి అవినాభవ సంబంధం ఉంది. చరణ్ గారితో మాకు మంచి అనుబంధం ఉంది. నేను అభిమానించే హీరోల్లో రామ్ చరణ్ ఒకరు. ఆయనను కించపరచడం కానీ, అవమానించడం కానీ నా జన్మలో నేనెప్పుడూ చేయను. నేను ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన గురించి ఒక చిన్న మాట దొర్లినా అది నా తప్పే. అది జరిగిందని అభిమానులు అనుకుంటున్నారు కాబట్టి వారందరికీ నేను క్షమాపణలు చెప్తున్నాను. చరణ్ గారికి కూడా క్షమాపణలు చెప్తున్నా. ఆయనతో ఉన్న రిలేషన్ ను నేను పాడు చేసుకోలేను. ఎందుకంటే జనం ఇప్పుడు మాట్లాడుతున్న మాటలు కానీ, సోషల్ మీడియాలో ట్రోల్స్ కానీ, అభిమానుల బాధను కానీ నేను అర్థం చేసుకున్నాను. మాకున్న రిలేషన్ లో ఉన్న క్లోజ్ నెస్ వలన మాట దొర్లాను తప్ప ఆయనను అవమానపర్చడానికి కాదు.మెగా హీరోలతో మాకు మంచి రిలేషన్ ఉంది. వరుణ్ తేజ్ తో ఫిదా, సాయి ధరమ్ తేజ్ తో రెండు సినిమాలు చేశాను. ఇలాంటి అనుబంధం ఉన్న హీరోలను అవమానించేంత మూరు?డిని కాదు. గేమ్ ఛేంజర్ సినిమా రిలీజ్ టైమ్ లో సంక్రాంతికి వస్తున్నాం రిలీజ్ చేయమని ఆయన చెప్పకపోతే అదసలు రిలీజ్ అయ్యేదే కాదు. ఆయన మనసు గొప్పది కాబట్టి.. ఆ సినిమాను రిలీజ్ చేసుకోమన్నారు. అలాంటి మనసు ఉన్న మనిషిని నేనేందుకు అవమానిస్తాను. నేను అన్న మాటలను అపార్థం చేసుకొని ఉంటే క్షమించండి.దయచేసి మా రిలేషన్ ను పాడుచేయొద్దు. మా బ్యానర్ లో చరణ్ గారిది నెక్ట్ సినిమా ఉంది. మా మధ్య విభేదాలను సృష్టించకండి. మొదటి ఇంటర్వ్యూ కాబట్టి కంగారులో మాటలు దొర్లితే అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాను' అని చెప్పుకొచ్చాడు.

# అభిమానులు కాదు రౌడీలు



అభిమాని లేనిదే హీరోలు లేరు. ఇది అందరికీ తెల్సిన విషయమే. అయితే ఆ అభిమానం ఎక్కడివరకు ఉండాలి అనేది తెలిసి ఉండాలి. కొంతమంది మితిమీరిన అభిమానం.. సెలబ్రిటీలకు ప్రాణ సంకటంగా మారుతుంది. నిన్నటికి నిన్న హీరో రామ్ బస చేస్తున్న హోటల్ రూమ్ కి వెళ్లి ఇద్దరు తాగిన వ్యక్తులు రామ్ ను భయపెట్టిన విషయం ఇంకా మర్చిపోకముందే.. తాజాగా అక్కినేని నాగార్జున ఇంటికి అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు చొరబడి హంగామా చేయడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అక్కినేని అభిమానులం అని చెప్పుకుంటూ అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు నాగార్జున ఇంట్లో చొరబడినట్లు సమాచారం. వెంటనే వారిని గుర్తించిన అమల.. బయటకు తీసుకొచ్చి మాట్లాడింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ వీడియోలో అమల వారిపై సీరియస్ అయ్యింది. నాగార్జున సర్ ను స్టూడియోలో కూడా కలవలేదు. ఇక్కడ ఉన్నారు.. ఇక్కడ ఉన్నారు అంటూ చెప్తూనే వస్తున్నారు. అందుకే ఇక్కడకు వచ్చామని ఒక వ్యక్తి అనగా అమల.. అయితే మీరు ఫ్యాన్స్ కాదు. సినిమాలు ఫ్యాన్స్ కోసమే తీస్తున్నారు. ఆ తరువాత వారు నెత్తిమీద కూర్చుంటే ఎలా.. ?మీరు ఫ్యాన్స్ కాదు.. క్రిమినల్స్ , రౌడీలు. ఫ్యాన్స్ ఇలా చేయరు. దీన్ని వేధించడం అంటారు. లీగల్ గా కేసు కూడా వేయొచ్చు. ఫ్యాన్స్ అనే మాటను మీరు మిస్ యూజ్ చేస్తున్నారు. ఇది తప్పు.. మీ ఇంట్లోకి వచ్చి ఇలా చేస్తే మీకు ఎలా ఉంటుంది. మర్యాదగా వెళ్లిపోండి. ఫ్యాన్స్ అని వేషాలు వేయొద్దు. మీరు ఫ్యాన్స్ కాదు రౌడీలు అంటూ మండిపడింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అయితే ఈ వీడియో ఎప్పటిది అనే విషయం తెలియరాలేదు

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861